302678

File Copy
Dept. of Information and Public Relations, Hyd. A.P.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. N. No: 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 342

విజయవాడ ఆదివారం 19-3-1967 THE ANDHRA PATRIKA MORNING ** 10 పుటలు: 15 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

			విమానం ద్వారా
దినపత్రిక	0—12	—	0—16
ఆదివారం సంచిక	0—15	—	0-20
	పోస్టుద్వారా	—	విజెంటు ద్వారా
1 సంవత్సరము	51—00	—	44—00
6 నెలలు	25—50	—	22—00
3 నెలలు	12—75	—	11—00
1 నెల	4—25	—	3—75

గమనిక :— మనీ ఆర్డర్ విజెంట్ వద్ద చందాలు ముందుగా చెల్లించువారికి పై రేట్లు వర్తించును.

ప్రణాళికా సంఘం పునర్నిర్మాణం: అనవసరమైన కంట్రోళ్లు రద్దు

పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశం ప్రారంభిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రకటన

1976 నాటికి స్వశక్తిపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి కృషి: 71 కి ఆహార దిగుమతులకు స్వస్తి

స్వతంత్రపార్టీ, కొందరు ఇండిపెండెంట్లు మినహా ప్రతిపక్షాలచే సమావేశం బహిష్కరణ

న్యూఢిల్లీ, మార్చి 18

ప్రణాళికా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని, కంట్రోళ్ళ అమలును కూడా పునఃపరిశీలించి, అనవసరమైనవిగా భావించే వాటిని ఉపసంహరించి మిగతావాటిని మరింత ప్రజాస్వామికంగాను, సమర్థమైనవిగాను రూపొందించేందుకు సర్దుబాట్లు చేయగలమని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఆహారరంగంలో 1971 నాటికి స్వయంసమృద్ధి సాధించడానికి, విదేశ సహాయం అవసరం లేకుండా 1976 నాటికి ఆర్థికరంగంలో గణనీయమైన పురోగతి సాధించడానికి ప్రభుత్వం కృషి చేయగలదని ఆయన తెలియజేశారు. పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసుల మేరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించేందుకు కూడా త్వరలోనే తగుదిద్దుబాట్లు గైకొనగలమని రాష్ట్రపతి తెలియజేశారు.

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టినందుకు నిరసనగా, స్వతంత్రపార్టీ సభ్యులు మినహా, ప్రతిపక్షాలకు చెందిన మిగతా సభ్యులెవ్వరూ నేటి సమావేశానికి హాజరుకాలేదు.

పార్లమెంటు సెంట్రల్ హాలులో బడ్జెట్ సమావేశాలకు నేడు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో రాష్ట్రపతి ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు. ఆయన ఈ సందర్భంలో అనేక ప్రకటనలు చేశారు.

భారత సమాఖ్య అధికారభాష విషయంలో ఇచ్చిన హామీలకు చట్టబద్ధమైన గుర్తింపు లభించేందుకు వీలుగా ప్రత్యేక శాసనాన్ని పార్లమెంటులో త్వరలోనే ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.

గోవధ నిషేధ సమస్యను పరిశీలించేందుకు లోగడ ప్రకటించిన విధంగా ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు కాగలదని చెప్పారు.

అస్సాం నాయకులతో జరిపిన చర్చలను పురస్కరించుకుని అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనను పరిశీలించి పెట్టవందుకు నిరసనగా, స్వతంత్రపార్టీ సభ్యులు కొంతమంది ఇండిపెండెంట్లు మినహా మిగతా ప్రతిపక్ష సభ్యులందరూ నేటి సంయుక్త సమావేశాన్ని బహిష్కరించారు.

మిలమిల మెరుస్తున్న సూర్యకాంతిలో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సంప్రదాయానుసారం గుర్రపుబగ్గీలో కాకుండా కారులో ప్రయాణంచేసి పార్లమెంటు భవనానికివచ్చారు. పార్లమెంటు భవనము పార్టీ కొవద్ద రాష్ట్రపతికి, రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్, లోక్‌సభ సభాపతి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతం చెప్పారు.

రాష్ట్రపతి తన ప్రసంగాన్ని ఆంగ్లంలో చదివారు. ప్రసంగం హిందీ అనువాదాన్ని డాక్టర్ జాకీర్‌హుస్సేన్ చదివారు. ఈ ఉత్సవం సుమారు 40 నిముషాలపాటు జరిగింది.

కేంద్రప్రభుత్వ పరిపాలన యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించే విషయమై, పరిపాలనా

(మిగతా 6 వ పేజీలో)

పదవి శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 15 వ తేదీన పార్లమెంటులోని ప్రసంగాల నాయకులతో చర్చలు జరిపారు. కుడినుంచి ఎడమకు:—శ్రీయుతులు ఎళాపెరియన్ (డి. ఎం. కె.) వీ. సుభాష్‌సింగ్ (పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి). కె. దినోహరన్ (డి. ఎం. కె.), బాలిరాజు మదోక్ (జ. సం.) ఎస్. సి. చటర్జీ (ఇండి). సురేంద్రనాథ్ ద్వివేది (పి. ఎస్.పి.) ఎస్. ఎం. జోషి (ఎస్. ఎస్. పి.), వై. బి. చవాన్ (రక్షణమంత్రి), ఎ. కె. గోపాలన్ (అతివాద కమ్యూ.), పి. రామమూర్తి (అతివాద). శ్రీ ఎన్. దండేకర్ (స్వ.)

పి. సి. సి. అధ్యక్ష పదవికి ఏప్రిల్ 2న తిమ్మారెడ్డి రాజీనామా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17: ఏప్రిల్ 2వ తేదీన ఇక్కడి గాంధీభవన్‌లోని ప్రకాశం హాలులో జరుగనున్న ఎ. పి. సి. సి. సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి రాజీనామా సమర్పిస్తారు.

శ్రీ తిమ్మారెడ్డి రాజీనామా ఆమోదించిన అనంతరం ఆ సమావేశంలోనే కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకొంటారు.

డా॥ చెన్నారెడ్డి యశోదా రెడ్డి నామినేషన్లు

హైదరాబాద్, మార్చి 18— రాజ్యసభలోని రెండు సీట్లకు జరిగే ఉపఎన్నికలో పోటీ చేయడానికి కాంగ్రెసు అభ్యర్థులుగా నిర్ణయించబడిన కేంద్ర ఉక్కు, గనుల మంత్రి డాక్టర్ మరి చెన్నారెడ్డి, శ్రీమతి యశోదారెడ్డి, నేడు రిటర్నింగ్ అధికారి శ్రీ జి. వి. చౌదరి ముందు నామినేషన్లు దాఖలుచేశారు.

రాష్ట్ర శాసనసభ సమావేశం ప్రారంభం

272 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 18:

ఆంధ్రప్రదేశ్ నూతన శాసనసభ తొలిసారిగా నేటి ఉదయం సమావేశమైనప్పుడు కొత్త శాసన సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

సభ్యులందరిలోకి వృద్ధుడైన శ్రీ అరిగే రామస్వామి అధ్యక్షతన వహించి, కొత్త సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించారు.

శ్రీ రామస్వామి తాత్కాలిక సభాపతిగా వ్యవహరించేందుకు అనువుగా బుధవారంనాడు రాజభవనంలో ప్రమాణస్వీకారం చేసినట్లు పాటుకులకు విదితమే.

సమావేశం ప్రారంభం కాగానే సభ్యులందరిలోనూ ముందుగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణాన్ని ఇంగ్లీషులో స్వీకరించారు. అనంతరం వరుసగా కాబినెట్ హోదా మంత్రులు, సహాయ మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, మాజీ మంత్రులు, మహిళా సభ్యురాండ్రు ప్రమాణాన్ని స్వీకరించారు.

ముఖ్యమంత్రి అనంతరం కాబినెట్‌లో రెండవస్థానంలో ఉన్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కేంద్రమంత్రి కావడం వలన నేడు సభకు హాజరుకాలేదు. దీని నమనరించి ముఖ్యమంత్రి అనంతరం వ్యవసాయశాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.

శాసనసభా కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి సభ్యుల పేర్లు పిలవగా, సభ్యులు ఒక్కొక్కరే వచ్చి సభాపతి స్థానానికి కుడివైపు ఎదురుగా అమర్చబడిన మైక్ ద్వారా ప్రమాణాలు చేసి, అనంతరం సభాపతి వద్దకు వచ్చి, ఆ చాలవాడు తేసి, సభాపతి స్థానం వెనుకవైపు నుంచి వచ్చి తమ తమ స్థానాలలో వెళ్లిపోయారు.

గతంలోవలెనే నేడు శాసనసభ సమావేశం పరిగా 8—30 గంటలకు ప్రారంభమైంది. 8—15 గంటల నుంచీ సభ్యులు సభకువచ్చి, అక్కడ ఒకరినొకరు అభినందించుకొనడం మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని సభ్యులు అభినందించారు. వారు ప్రత్యభివాదం తెలిపారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రులు శ్రీయుతులు తిమ్మారెడ్డి, వి. బి. రాజు, జె. వి. నరసింగరావు, విజయభాస్కర్ రెడ్డి, కొండా లక్ష్మణ్, తాళ్లపల్లి వీరభద్రుడు, పి. వి. నరసింహారావు మొదలైన వరుసలో ఆసీనులయ్యారు. మంత్రులు శ్రీయుతులు చెరుకు రామానాయుడు, నీలం సిద్ధారెడ్డి, రెండవ వరుసలో కనిపించారు. ప్రతిపక్ష స్థానాలలో శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ అన్నదాత మాధవరావు, శ్రీ స్వర్ణ వేమయ్య ప్రభృతులు ఆసీనులయ్యారు.

శాసనసభా కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి శ్రీ అరిగే రామస్వామిని సభాధ్యక్షత వహించటానికి గవర్నర్ చేసిన నిర్ణయాన్ని చదివి, సభ్యులు రాజ్యాంగ ప్రమాణం స్వీకరించవలసిన

(మిగతా 8 వ పేజీలో)

కేంద్ర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

సభాపతి సంజీవరెడ్డి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 18:

కేంద్ర మంత్రివర్గంపట్ల అవిశ్వాసం వ్యక్తం చేస్తూ, జన సంఘం నాయకుడు శ్రీ ఎ. జి. వాజ్‌పేయీ ఈ వేళ లోక్‌సభలో ప్రతిపాదించిన తీర్మానానికి సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి అనుమతించారు.

రాజస్థాన్ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని పురస్కరించుకుని, ప్రభుత్వాన్ని అభిశంసించేందుకే ఈ తీర్మానం తీసుకొని రాబడింది.

సభలో తీర్మాన ప్రతిపాదనకు అవసరమైన పలువురు ప్రతిపక్ష సభ్యులు లేకపోయారు. రాజస్థాన్‌లోని పరిస్థితులు చర్చకు తీసుకోరు. తీర్మానంపై వెంటనే చర్చ జరగాలని పట్టుబడిన

(మిగతా 4 వ పేజీలో)



తి చేందుకు కూడా ఒక కమిటీ ఏర్పాటుకావలసివస్తుందని తెలిపారు.

ఆర్థికసంవత్సరాన్ని ఏప్రిల్‌నుంచి మార్చికి మార్చివేసే విషయమై కేంద్రప్రభుత్వం వివిధ రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించగలదని కూడా రాష్ట్రపతి చెప్పారు.

ప్రతిపక్షాల బహిష్కరణ

రాజస్థాన్‌లో రాష్ట్రపతి పాలన విధించడం పట్ల నిరసనగా స్వతంత్రపార్టీ సభ్యులు కొందరు ఇండిపెండెంట్లు మినహా మిగతా ప్రతిపక్ష సభ్యులందరూ నేటి సంయుక్త సమావేశాన్ని బహిష్కరించారు.

కేంద్రంలో 16 గురు ఉప మంత్రుల నియామకం

బి.ఎస్.మూర్తి ముత్యాలరావులకు స్థానం: మరో ముగ్గురికి సహాయమంత్రుల హోదా

న్యూఢిల్లీ, మార్చి 18 : కేంద్ర మంత్రివర్గ సభ్యులుగా ఈ దిగువ సభ్యులు నేటి ఉదయం ప్రమాణస్వీకారం చేశారు.

సహాయ మంత్రులు

శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి—అణుశక్తి శాఖ, శ్రీ భగవత్ ఝా ఆజాద్ విద్యాశాఖ శ్రీ బి.కె. గుజ్రాల్—పార్లమెంటరీ వ్యవహారాలశాఖ,

ఉపమంత్రులు

శ్రీ భాగుప్రకాశ్‌సింగ్—పరిశ్రమల అభివృద్ధి, కంపెనీల వ్యవహారాలు, శ్రీ సురేందర్ పాల్‌సింగ్—విదేశీ వ్యవహారాలు, శ్రీ భక్త దర్శన్—రవాణా, నౌకా విషయాలు, శ్రీ జైపాల్‌సింగ్—యాంత్రిక సదుపాయాలు, పౌర విమానయానం, శ్రీ డి.ఆర్. చవాన్—

(మిగతా 4 వ పేజీలో)

స్పీకర్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

శాసనసభాపక్షం సమావేశంలో ముఖ్యమంత్రి ప్రకటన: ప్రభుత్వం సత్వరమే పరిష్కరించవలసిన సమస్యలపై వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 18 : రాష్ట్ర శాసన సభాపతి పదవికి కాంగ్రెసు పార్టీ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనే అభ్యర్థిని [illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] ప్రకటించారు. [illegible] నేడు సమావేశం [illegible] శాసన సభా కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రకటించారు.

ఎంతసేపటికీ సభాపతి పదవికి పార్టీ [illegible] యుంటుకు, ముఖ్యమంత్రికి [illegible] యిచ్చింది.

పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ధరల, ఆదాయ, పరుపుల సర్దుబాటు పథకం, అదనపు భూమి శిస్తు చట్టంపై సుప్రీం కోర్టు తీర్పు తదితర అదనపు వనరుల సమీకరణ, ప్రభుత్వ వ్యయంలో కటువైన పన్ను పెంపు, ఇవి ప్రభు

(మిగతా 2వ పేజీలో)





హలో! హలో! ఓ జనులారా!
అద్భుతమీకథ విన్నారా!
అడుగడుగున మిమ్మాకర్షించే
చిత్రవిచిత్రము కన్నారా?» ॥హలో॥
అనగా అనగా ఒక చిలుక
అందమైనదొ రొ చిలుక
ముద్దులొలుకు నటు మాటాడు
ముచ్చటగా అది నడయాడు ॥హలో॥
(సశేషం)

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1956జీవితబీమాచట్టప్రకారంఏర్పడినది) హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు / యూనిట్ నెం. కార్యాలయముచే శ్రీ బండారు రామిరెడ్డి, శ్రీనివాస ఎలక్ట్రికల్ స్టోర్సు, గిద్దలూరు వారి జీవితముపై జారీ చేయబడిన 12697106 మరియు 37661900 నెంబరుగల పాలసీ పోయినట్లు నోటీసు వచ్చినందున ఈ తేది లగాయితు ఒక వారంరోజులలోగా మార్కెట్టు ఆక్టేపణలు రాని యెడల డూప్లికేట్ పాలసీ జారీచేయబడును.

హైదరాబాద్ 19—3—'67 (సం) బి. రాము డివిజనల్ మేనేజరు.

కనపడుట లేదు

చిరంజీవి వెంకటేశ్వరరావు, అలంతానగర్. తెనాలి. నువ్వు వెళ్లినప్పటినుండి మీ అమ్మ అన్నం తినడంలేదు. చాలా దెంగనెట్టుకున్నది, నీవు వచ్చి కనపడేలోపు అన్నంరానేటట్టు లేదు. నీ ఆశయాలకు నీ తల్లిదండ్రులు ఎట్టి అభ్యంతరం కలించరు. నీవేమీ సంకోచించవద్దు. ఈ ప్రకటన చూచినవెంటనే రావలెను.

పుష్పనేని బసవయ్య.
లెక్చరర్, పి. ఎస్.ఆర్. కాలేజి, తెనాలి

లాభ సాటి వ్యాపారము

రు.115/—విలువగల మానేషనల్ ట్రాన్సిస్టర్సు నిరిగినా క్రింద నెలకురు. 500/— సంపాదించుకొనండి. సరతులకు, కాంటిల్ ట్రాన్సిస్టర్లకు వ్రాయండి American Agencies (AP) P B 1238, Delhi—6.

బుహారీస్ రెస్టాలకు

వారి 67 యేండ్ల అనుభవము కొత్త రూపము, కొత్త రుచులు యిస్తున్నది.

మామిల్క్ బ్రెడ్—బట్టర్, బ్రెడ్—బిస్, బ్రెడ్—స్లయిస్, ఫ్లస్ బ్రెడ్ హోల్ విట్ బ్రవున్ బ్రెడ్, వైట్ బ్రెడ్ మరియు డిన్నర్ రోల్సు, మాస్టర్ట్ వగైరాలు మంచి తాజా రుచులు చూడండి మీకు కావలసిన వానికై

బుహారీస్ పంపుంట్ రోడ్, బేకరీ సెక్షన్ లేక మాయే బ్రాంచితోనైనా సంప్రదించండి.

ఫోన్ నెంబరు : 85972

కోరిన యెడల, భారీ యెత్తు ఆర్డర్లు ఇంటివద్ద డెలివరీ ఏర్పాటు చేయబడును

బుహారీ హోటల్స్
మద్రాస్.

ఒంగోలు మునిసిపాలిటీ
టెండరు నోటీసు

1967—68 సంవత్సరమునకు ఈ మునిసిపాలిటీలోని సంస్థల ఉపయోగముకొరకు ఈ దిగువ సుదహరించిన సామానులు సప్లయి చేయుటకై సీలువేసిన టెండర్లు షెడ్యూలు పాత్రములో ఈ దిగువ సంతకముచేసినవారిచే గాని వారి స్థానేయులుచేగాని తేది 30.3.67 4—00 గంటలకుగాని అంతకుముందుగాని మునిసిపల్ ఆఫీసులోతీసుకొనబడును. టెండరు చేయవలసిన వస్తువులకు జమకట్టవలసిన దరావత్తులో వాని వెడుగును చూపబడినవి. సదరు టెండర్లు అదేదినం 4—30 గం. లకు హాజరైన టెండరుదారుల సమక్షములోతెరవబడును. ఇందులకు సంబంధించిన ఇతర విషయములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వస్తువుల వివరములు	దాఖలుచేయవలసిన డెంపరు ధరావత్తు
1. స్టేషనరీ సామగ్రి పిరాలు, క్లెపుసామగ్రి	రు. 50
2. డ్రాయింగు సామగ్రి	రు. 25
3. అప్పు లైండింగ్ పనికి	రు. 50
4. మోటారు (ట్రాక్టరు, లారీ) ఆయిల్స్ (డీజిల్ ఆయిల్ పెట్రోలు, ఇంజనులు ఆయిల్స్ మరి ఇతర ఆయిల్స్) (గ్రీజు, 30/40 ఆయిల్)	రు. 50
5. లంటిపస్కిటో లార్వాసిడల్ ఆయిల్స్	రు. 100
5ఎ. లిక్విడ్ క్లోరిన్	రు. 50
5బి. వాటర్ సప్లయి మెటీరియల్స్	రు. 75
6. పబ్లిసిటీ అప్ ఆయ్యామినా	రు. 50
7. రోడ్లకు కావలసిన కంకర వగైరా (P w. Materials)	రు. 50
8. హెల్త్ డిపార్టుమెంటుకు కావలసిన వస్తువులు:	
ఎ. బారువస్త్రములు, కొబ్బరి నూనె వగైరాలు	రు. 100
బి) వెదురుతట్టలు ...	రు. 25
సి) కొబ్బర ఈనెలచీపుర్లు	రు. 25
డి) స్లీకెడ్ సున్నము	రు. 50
ఇ) ఇనుప సామానులు:	
i. గొడ్డళ్లు	
ii. చలగపారలు	
iii. డ్రైన్ పారలు	రు. 100
iv. గడ్డ పారలు	
v. గమేలాలు	
vi. బొక్కెనలు	

పారములకు రుసుములు
1, 2, 5బి, 8 ఆయిటము లకుమాత్రం ఒక్కొక్కటి రు. 1
,, 7 ... రు. 5

కె రామనాథం.
సెక్రెటరీ మరియు స్పెషల్ ఆఫీసర్.

వియత్నాం సమస్య యుద్ధతీవ్రత తగ్గిస్తే పరిష్కారం సాధ్యం
హెన్రీకాబట్ లాడ్జ్ సూచన

సైగాన్, మార్చి 17—వియత్నామ్ యుద్ధం చివరకు పెద్దరిస్కు ఉద్యమంగా మారిపోతుందని అమెరికా రాయబారిగా పదవీ విరమణ చేస్తున్న హెన్రీ కాబట్‌లాడ్జ్ నిన్న జోస్యం చెప్పారు.

కాబట్ లాడ్జ్ స్థానంలో 72 సంవత్సరాల వృద్ధుడైన ఎల్స్‌వర్త్ బంకర్‌ను రాయబారిగా నియమించారు.

దక్షిణ వియత్నామ్‌లో గ్రామీణ ప్రాంతాల స్వాధీనతకొరకు క్లిష్ట సమస్యగావున్నదని శ్రీ లాడ్ అన్నారు.

"వియత్నాంలో దళం జయించలేదు. మనం వోడి పోము కూడా. గట్టి పట్టు పడితే జయం మనదే" అని ఆయనచెప్పారు

సంప్రతింపుల ద్వారా వియత్నామ్ యుద్ధం పరిష్కారం కాదని యుద్ధ తీవ్రత క్రమంగా తగ్గించుకు రావడమే మార్గమని సూచించారు.

యు. పి. లో 22 మంది ఇండిపెండెంట్లు
విధాన సభలో ప్రత్యేక వర్గంగా ఏర్పాటు

లక్నో, మార్చి 17— ఉత్తరప్రదేశ్ విధాన సభకు ఎన్నికైన మొత్తం 37 మంది ఇండిపెండెంట్ సభ్యులలోనే 22 మంది 'యునైటెడ్ లెజిస్లేటర్ పార్టీ' పేరుతో ప్రత్యేక గ్రూపుగా ఏర్పడ్డారు.

వీరు శ్రీ పారిష్ చంద్రసింగ్‌ను తమ నాయకుడుగాను, శ్రీ దేవేంద్రసింగ్‌ను ఉప నాయకుడుగాను, శ్రీ భాయ్‌రామ్ దత్ ధూరియామ్ విప్ విప్‌గాను ఎన్నుకున్నారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది జిల్లాలలో ఆంధ్రపత్రికకు సచిత్రవారపత్రికకు మరియు భారతులకు వారి స్థానం బాధ్యతపై నియమించుటకు జనరల్ ఏజెంట్లు కావలెను.

స్థానం		జిల్లా
సీతానగరం	—	తూర్పుగోదావరి
నరసన్నపేట	—	,,
శ్రీశైలం	—	కర్నూలు
కనుమూరు	—	కృష్ణా
ఉలవపాడు	—	నెల్లూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక

వైద్యము

నత్తి యుందా? డా. సూలిక్ "ఆంటి స్టామర్ సెట్" వాడి చక్కగా మాట్లాడండి. ఉచితములభిప్రాయం. RamakantBros: 480, Shanwarpeth, Poona 2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలయును.

ఏజంట్లు కావలెను

విజయధారణ సచిత్రకథల మాసపత్రికకు ఏజంట్లు కావలెను. మంచి కమీషను, బహుమతులు. వివరములకు విజయ భారతి పబ్లికేషన్స్, డైరెక్టర్: ఎన్. ఆర్. తురగ, హైదరాబాదు. (W.G.)

ఏజంట్లు కావలెను

అనుకూలమైన కమీషన్ పద్ధతిమీద శాల్వలకు, షర్టింగులకు సూటింగులకు, ఏజంట్లు కావలెను. రాళ్ళపాడు సోదరులు అదనం. శాంపిల్సు ఉచితం. Hema K itting Works, Chowk Gur Mandi Ludhiana.

సోరంపూడి గ్రామ పంచాయితి
టెండరు నోటీసు

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా సోరంపూడి పంచాయతీ ఏరియా లోపున్న నెహ్రూనగరము దగ్గరవున్న కొత్త కోడుచేసేలు తూర్పువైపు కట్టు రోడ్డు పోయుటకు ఎస్టిమేటు రు. 4500—00 టెండరు రోజు 26.3.67 తారీఖున సీలువేసిన టెండర్లు దాఖలు చేయవలెను. అదేరోజు సాయంత్రం 4—00 గంటలకు టెండరుదార్ల ఎదుట టెండర్లు తీయబడును.

బప్పా సూర్యనారాయణ
సర్పంచి, 17—3—67.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రీట్ కీట్ హౌస్, 4వ ఫ్లోర్, దిన్‌షాచాలోడ్, బొంబాయి 1

మద్రాస్/పోర్టు బ్లయర్

m. v 'అండమాన్స్'

పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 20—3 967వ తేదీన బయలుదేరును. నౌకలో ఎక్కువ ఏర్పాట్లు. సా. 5 గంటలకు సెంటర్‌బర్డ్ లో ప్రారంభమగును. అటుపైన రాత్రి 8 గంటలకు నౌక రేవువదలును.

నౌక రేవు వదలుటకు 24 గంటలు ముందుగా ప్రయాణికులు తమ టిక్కెట్టు తీసుకోవలెను. ఇతర వివరములకు ఏజెంట్లను సంప్రదించండి. ఏజెంట్లు:
కే. పి. వి. షేక్ మహమ్మద్ నవుఖర్ & కో.
41, లింగిచెట్టి వీధి, మద్రాసు—1.
ఫోన్ : 22761 తంతి SHIPINDIA

జులై 1 న అత్యవసర పరిస్థితి రద్దు
లోక్‌సభలో దేశీయాంగమంత్రి ప్రకటన: అవసరమైనచోట్ల కొనసాగించే నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 18:

తప్పని సరిగా కొనసాగించవలసినచోట్ల మినహా దేశంలోని అన్ని ప్రాంతాలలోనూ జులై 1వ తేదీనుంచి అత్యవసర పరిస్థితిని తొలగించాలని ప్రభుత్వం నిశ్చయించుకున్నది దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఈ విషయం లోక్‌సభలో ప్రకటించారు.

కేంద్ర ఆరోగ్యశాఖ ఉపమంత్రి శ్రీ బి ఎస్ మూర్తి

పి. ఎస్.పి; ఎస్.ఎస్.పి. విలీనావకాశాలు

పాట్నా, మార్చి 17—సంయుక్త సోషలిస్టు పార్టీ, ప్రజా సోషలిస్టు పార్టీలు త్వరలోనే విలీనమయ్యే అవకాశాలు లేవని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పాట్. వి. కామత్ నిన్న ఇక్కడ చెప్పారు.

రెండు పార్టీలు విలీనం కావాలని ఎస్. ఎస్. పి. లోని కొన్ని వర్గాలవారు ఇటీవల చేసిన ప్రతిపాదనపై శ్రీ కామత్ వ్యాఖ్యానిస్తూ రెండు పార్టీలు కలసి పనిచేయడానికి విలీనం కావడం ఒక్కటే మార్గమని భావించరాదన్నారు.

అంతకు ముందు ఎస్. ఎస్. పి. నాయకుడు జీవాక్ ఉప ముఖ్యమంత్రి అయిన శ్రీ కర్పూరి ఠాకూర్ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ, పి. ఎస్. పి., ఎస్. ఎస్. పి. లు విలీనమయ్యే సమస్యపై మళ్లీ చర్చించాలని సూచించారు.

"విలీనం విషయమై పూకులోగడ జరిగిన అనుభవం సంతోషదాయకంగాలేదు 1964 లో రామ్‌పూర్‌లో జరిగిన మహా సభలో పి. ఎస్. పి. విలీనం కావడాన్ని వ్యతిరేకించాను. రెండు పార్టీల ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించుకుని క్రమంగా విలీనం కావడానికి కృషి చేయాలని కూడా సూచించాను. కాని అప్పుడు నన్ను అపార్థం చేసుకున్నారు. కాని తుదకు ఫలితం ఆశాజనకంగా లేదు."

—o:o—

రాష్ట్రపతి పదవికి పోటీచేసే వ్యక్తి
ముందుగా తన అభిప్రాయాలు ప్రకటించాలని ఎస్ జి గోరే సూచన

పూనా, మార్చి 17 : భారత రాష్ట్రపతి పదవికి పోటీచేయదలచిన వ్యక్తి వచ్చే అలుశ్లలో ఉత్పన్నం కాగల పరిణామాలను, సమస్యలను, వీటి పరిష్కారానికి దేశం చేపట్టదగు ధానాలను వివరిస్తూ కుప్పంగా ఒక ప్రణాళికను ప్రకటించడం సముచితమని, అడుగడుగునా పనుల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రపతి పదవికి పోటీచేయదలచిన అభ్యర్థి అభిప్రాయాలను ప్రజలు తెలుసుకునేందుకు వీలుంటుందని ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.జి. గోరే నిన్న ఇక్కడొక పత్రికా ప్రకటనలో సూచించారు.

ఈసారి రాష్ట్రపతి పదవికి కొత్తవారి పేరు, మీడబడుతున్నప్పటికీ, డాక్టర్ రాధాకృష్ణన్ ఈసారికూడా తన పదవిని కొనసాగించడానికి సుముఖంగా ఉన్నట్లు వదంతులు వచ్చాయి.

రాష్ట్రపతిగా ఉండే వ్యక్తి ఆ పదవి కాంగ్రెసు ఇచ్చే బహుమతిగా భావించరాదని, సమర్థుడైన వ్యక్తిగా ఉన్నవారినే మనం ఎన్నుకోవాలని శ్రీ గోరే పేర్కొన్నారు.

—o:o—

శిశువులకు పుష్టినిచ్చే "బాలాహార్"
హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధనాలయం కృషి ఫలితం

హైదరాబాద్, మార్చి 17: హైదరాబాద్ లోని ప్రాంతీయ పరిశోధనాశాలలో (రీజనల్ రిసర్చి లేబరేటరీస్) పసిపిల్లలకు ఉపయోగపడే కొత్తరకం పుష్టికరమైన ఆహారం కనిపెట్టబడింది. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ యీ ప్రత్యేక ఆహారం "బాలాహార్"ను ఉత్పత్తి చేయుటకు అనుమతినిచ్చింది. ఈ విషయం ఈ లేబరేటరీల డైరెక్టరు డాక్టరు జి. ఎస్. సిద్దు ఇవాళ విలేఖరులకు తెలియచేశారు.

ఈ "బాలాహార్" ఉత్పత్తి చేయుటకు త్వరలో ఒక ఫ్యాక్టరీ నిర్మించుటకు తలపెట్టిన ఒక పార్టీకి లైసెన్సు ఇవ్వటం జరుగుతుంది.

మైసూరులోని ఫుడ్ టెక్నాలజీ సంస్థలో తయారుచేయబడినవేరుశనగపిండి, హైదరాబాద్ రీజనల్ రిసర్చి లేబరేటరీలో తయారు కాబడిన ప్రత్యేగింజల పిండి, బియ్యాన్ని సమపాళి అంతర్జాతీయ శిశుసంక్షేమనిధి సప్లయి చేసే పాలపిండి కలిపి ఈ బాలాహారం తయారు చేస్తారు. పాలమరిచి, బడికి వెళ్లే వయస్సు వచ్చే మధ్యకాలం చిన్నపిల్లల పెరుగుదలలో అతి ముఖ్యమైనదని, ఈ సమయంలో ఈ కాలంలో శిశువులకు పుష్టికరమైన ఆహారం లభించటం సులభం కాదనీ, కొత్తగా ఉత్పత్తి చేయుతలపెట్టిన "బాలాహార్" ఆ దశలోని శిశువులకు చాల ప్రయోజనకరంగా ఉంటుందని భావించ దుతున్నదని డాక్టర్ జి. ఎస్. సిద్దు వివరించారు.

తాండూరు ప్రజలకు చెన్నారెడ్డి కృతజ్ఞత

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 17 : లాల్బహదూర్ శాస్త్రి సభకు పెద్ద మెజారిటీతో ఎన్నుకొని తద్వారా కేంద్ర నాయకవర్గంలో స్థానం పొందడానికి అవకాశం కలించినందుకు, కేంద్ర ఉక్కు మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు తాండూరు ప్రజలకు కృతజ్ఞత తెలిపారు.

కేంద్ర మంత్రిగా నియుక్తులైనందుకు తమ గౌరవార్థం తాండూరు పట్టణంలోనిగాంధీచౌక్‌లో ఏర్పాటైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అర్థరాత్రికి ఎన్నికల్లో తాండూరు ఘట్టంలోని కాంగ్రెస్ వాదులు ప్రదర్శించిన సన్నిహితయితర ప్రాంతాలలోకూడా పెంపొందడన్నారు. విలేఖలన్నింటిని విస్మరించి, చేతన్యవంతం చేయగల ఏకైక పార్టీ అయిన కాంగ్రెసును పటిష్టం చేయడానికి కృషి చేయవలసిందని ఆయన కోరారు.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ రఘునాథరెడ్డి కూడా ఈ సభకు హాజరై, ప్రసంగించారు.

పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శాసన పరిషత్ సభ్యుడు, తాండూరులోని ప్రముఖ కాంగ్రెస్ నాయకుడుఅయిన శ్రీ ఎం. మానిక్‌రావు ప్రసంగిస్తూ, డాక్టర్ చెన్నారెడ్డి రాజీనామా వల్ల ఈ నియోజక వర్గం మంచి త్వరలో ఉప ఎన్నిక జరగనున్నదని, పోటీలు వేయడానికి సిద్ధంగా ఉండవలసిందని ప్రజలను కోరారు. ఈ ప్రాంతంలోని ఘట్టర్లు కాంగ్రెస్ పట్ల తమ విశ్వాసాన్ని ఒకసారి ప్రదర్శించాలని, వారు తిరిగి ఆ పక్షంలో నెగ్గవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

డాక్టర్ చెన్నారెడ్డి కేంద్ర మంత్రి కావడాన్ని అందరూ ప్రశంసించాలనీ, ఆయనను గెలిపించిన తాండూరు ప్రజలు తుందుకు గర్వపడాలనీ శ్రీ మానిక్‌రావు చెప్పారు.

శ్రీ ఆహంఖాన్, తదితర స్థానిక కాంగ్రెస్ వాదులు కూడా ప్రసంగించారు. సభ అర్థరాత్రికి ముగిసింది.

ఒరిస్సా స్పీకర్‌గా ఎన్. కె. మిశ్రా ఎన్నిక

భువనేశ్వర్, మార్చి 18 : ఒరిస్సా శాసనసభ పక్షనేత స్వతంత్ర—జనకాంగ్రెసు మిశ్రమ పక్షం ప్రతిపాదించిన శ్రీ నందకిశోర్ మిశ్రా శాసనసభాపతిపదవికి నేడు పోటీలేకుండా ఎన్నికైనారు. ఈయన వయస్సు అరవై సంవత్సరాలు.

శ్రీ మిశ్రా పేరును, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ ప్రతిపాదించగా ముఖ్యమంత్రి శ్రీ ఆర్.ఎన్. సింగ్‌దేవ్ బలపరచారు.

కాన్పూర్ ఎక్స్‌ప్రెస్‌కు ప్రమాదం
17 మంది కి గాయాలు

పాట్నా, మార్చి 18 : కాన్పూరు ఎక్స్‌ప్రెస్ పయాగాల్ స్టేషన్ వద్ద నిన్న రాత్రి ఒంటిగంటకు పట్టాలు తప్పడం కారణంగా 17 మంది ప్రయాణికులు గాయపడ్డారు. అందులో ఒకరికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని అంతకు పూర్వం వచ్చిన అధికార సమాచారం తెలుపుతున్నది.

తీవ్రంగా గాయపడిన వారిని సోనేపూర్ రైల్వే ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి ప్రమాదకర తప్పిందని తెలుస్తున్నది.

నేటి మధ్యాహ్నం వరకు ఈ మార్గంలో రైళ్లు నడవలేదు. సహాయ కార్యక్రమాల నిమిత్తం సోనేపూర్, గోరక్‌పూర్ నుంచి ప్రత్యేకంగా రైళ్ళు నడపటం జరిగింది.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయా ప్రసాద్ సిన్హా ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు.

యు. ఎన్. ఐ.

—o:o—

శ్రీ మహేష్ ప్రసాద్ సిన్హా
బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు

పాట్నా, మార్చి 17 : బీహార్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడుగా శ్రీ మహేశ్ ప్రసాద్ సిన్హా (కాం) ను సభాపతి శ్రీ ధనిక్‌లాల్ మండల్ నేడు పేర్కొన్నారు.

బీహార్ శాసనసభలో 128 మంది సభ్యులతో కాంగ్రెసు ప్రభావ ప్రతిపక్షంగా రూపొందినది.

—o:o—

స్వర్ణ వేమయ్య
శాసనసభ కమ్యూనిస్ట్ పక్షనాయకునిగా ఎన్నిక

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ శాసనసభలోనిమిలవాద కమ్యూనిస్టు సభ్యులు ఇవాళ ఇక్కడ సమావేశమై శ్రీ స్వర్ణవేమయ్యను తమపార్టీ నాయకునిగా విస్పష్టంగా ఎన్నుకున్నారు.

శ్రీ కోడూరుపాటి గోవిందరావు, ఉపనాయకుడుగాను, శ్రీ డి. వెంకటేశ్వరరావు కార్యదర్శిగాను సర్వసమ్మతిగా ఎన్నికైనారు.

—o:o—

భారత్, బర్మా సరిహద్దు ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 18 : భారత్, బర్మా మధ్య కుదిరిన సరిహద్దు ఒప్పందాన్ని రేపు ప్రకటించ [illegible]

బి. వి. సుబ్బారెడ్డి
(1వ పేజీ తరువాయి)

త్వం ఎదుర్కొనవలసిన అత్యవసర సమస్యలని వివరించారు.

ఉప సభాపతి పదవికి కూడా అభ్యర్థిని పేర్కొనే అధికారమును కూడా శాసన సభ కాంగ్రెసు పక్షం ముఖ్యమంత్రికి ఇచ్చింది ముఖ్యమంత్రి ఉప సభాపతి పదవికి అభ్యర్థిని ఇంకా ప్రకటించవలసి ఉంది.

తెలుగుబాటు కాంగ్రెసు నాయకులలో ప్రముఖులు నేటి సమావేశానికి హాజరు కాకపోవడం చాల ప్రముఖంగా కనిపించింది. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ వూకల రాధు చంద్రారెడ్డి కూడా గైరు హాజరైనవారిలో ఉన్నారు.

దేశం మొత్తం మీద, రాష్ట్రాలలోను రాజకీయ పరిస్థితిని సమీక్షించి ముఖ్యమంత్రి, పరిపాలనా నిర్వహణలో కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలు చాల ఉత్సాహం ప్రదర్శిస్తున్నప్పటికీ, అయితే వారి నిజమైన ఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రి సమావేశంలోగానీ బయట పడనీ అన్నారు.

ప్రజాస్వామ్యం దేశంలో పాతిగా పాగిపోవాలంటే సంయుక్తమైన, సహకారశీలమైన కృషి, వివిధరాష్ట్రాలమధ్య సహకారం అవసరమని నొక్కి చెప్పారు.

సభాపతి పదవికి అభ్యర్థిగా శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పేరును ప్రకటిస్తూ ముఖ్యమంత్రి పూర్వపు శాసనసభాపతి పదవిని శ్రీ సుబ్బారెడ్డి ప్రశంసనీయంగా నిర్వహించారని పేర్కొన్నారు. "వారిని ఆ ఉన్నత పదవికి తిరిగి ఎన్నుకోటం, వారిని గౌరవించినట్లు అవుతుంది" అని సభ్యులకు ఆయన చెప్పారు.

లోక్‌సభ సభాపతిగా శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక కావటంవలన ఆయన స్థానానికి ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ పెరిగిందనీ కూడా ఇమడలిలో గలదని ఆయన అన్నారు. ఆయన తమ ఉన్నత పదవికి తగినట్లుగా వ్యవహరించగలరని తమకు విశ్వాసం ఉందన్నారు.

కేంద్ర మంత్రివర్గంలో చేర్చుకోబడిన డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీయుతులు రఘురామయ్య, రఘునాథరెడ్డి, జి. బి. మల్యాలరావు, బి. ఎస్. మహార్థి గారలను ముఖ్యమంత్రి అభినందించారు.

సభలు — సమావేశాలు

రాజమండ్రిలోని శ్రీ త్యాగరాజనారాయణ దాన సేవాసమితి, 16వ వార్షికోత్సవములు శ్రీ నారల వర్ధంత్యుత్సవములు, మార్చి 21వ తేదీవరకు రాజమండ్రి ఇన్నీసుపేటలోని శ్రీ పాంత్రిపురసుందరీ విశ్వేశ్వరాలయమున [illegible]

[illegible] ప్రఖ్యాత సంగీత విద్వాంసుల కచేరీలు జరుగును

సోషలిస్టు కార్యక్రమానికి తగిన నాయకత్వం లేదు
సామ్యవాద పంపట్ల పార్లమెంటు కూడా నిరాసక్తంగా ఉందని అశోక్ మెహతా విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 18:

సామ్యవాద కార్యక్రమాన్ని ముందుకు గొనిపోయే కృతనిశ్చయం గల నాయకత్వం భారతదేశంలో లేదనీ, ప్రస్తుతి సమాజాన్ని సామ్యవాద సమాజంగా పరివర్తింపజేసేందుకు అవసరమైన 'ప్రసార సదుపాయం'గా పని చేసే సిబ్బందిని లభించజేయటంలో ఏ రాజకీయ పక్షము విజయవంతం కాలేదనీ ప్రణాళికా శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా అన్నారు.

నాలుగవ ప్రణాళిక విధానం, వనరులు సమకూర్చుటపై పరిశీలనకై ఏర్పాటైన పార్లమెంటరీ సంఘం గత డిసెంబరు 30వ తేదీన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మెహతా పై అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఈ సమావేశానికి శ్రీ కె. డి. మాలవీయా అధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో జరిగిన చర్చల సంగ్రహాన్ని నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

పార్లమెంటు అభిప్రాయంతో, సమాజవాదభిప్రాయం మూలస్తంభ సమాజంగా ప్రస్తుత సమాజాన్ని పరివర్తన చేయటం పట్ల నిరాసక్తంగానే కాక, తరచూ విద్రోహకరంగా కూడా ఉంటున్నదని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

ప్రస్తుత సమాజంలో కొన్ని ప్రత్యేక పాక్కులు కలవారు ఆ హక్కులు తాము కోల్పోవటానికి యిష్టపడరనీ, వాటిని లాగివేయబోతే పోరాటం సాగిస్తారనీ ఇలాంటి ఒత్తిడులను ఎదుర్కొనటానికి దేశానికి గల శక్తి పరిమితమని బుజబాలైందని శ్రీ మెహతా చెప్పారు.

అమెరికాలో విశ్వవిద్యాలయాలు
(IV వ పేజీ తరువాయి)

విద్యాన సిలయాలుగ మత సంస్థల మీద ప్రభుత్వ ఏ విధంగా ఆధారపడ్డాయో, ఆ యూనివర్సిటీలు నెలకొనినప్పటి నుంచీ వాటిమీద ఆధారపడ్డారు. అమెరికాలో మొట్టమొదటి ఇంగ్లీషు ఏర్పడిన 30 సంవత్సరాల తరువాత 1636లో హార్వర్డ్ యూనివర్సిటీ నెలకొల్పారు.

విద్యాన రక్షణ ఒక్కటే చాలదు. పాశ్చాత్య నాగరికత సమీప్యమైనదే కాదు. అది శక్తి యుతమైనది. దానిలో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు అల్లుకొని ఉన్నాయి. అంతేకాదు సాంఘిక రాజకీయ, ఆర్థిక, శాస్త్ర విద్యాలాలు కూడా దానిలో కలిసి ఉన్నాయి. పాశ్చాత్య విద్యాలాల సాహిత్య కళాధిరంగాలలో మేధావులు, కవులు.

పాశ్చాత్యులమైన మనం ఈ విషయాలను గాలికి వదలివేయలేము సైన్సులుగాని, న్యాయశాస్త్రాలుగాని, ఆర్థిక విషయాలు గాని అకస్మాత్తుగా ఒక్కరోజులో ఉద్భవించినవి కావు. మేధావులు తమకుపూర్వం ఈ విషయాలలో ఉన్న విద్యానాన్నంతా ఆకళింపు చేసుకుని, వాటిలో సిద్ధహస్తులై, మారిన పరిణామాలకు పరిస్థితులకు తగ్గట్టు వాటిని మంచి, రూపరేఖలిచ్చి అవి పరీక్షకు నిలబడగలిగేటట్లు చేసుకున్నారు. ఈ మేధా సంపన్నులు ఎల్లప్పుడూ యూనివర్సిటీలలో ఉన్నవారు కాదు. కాని, ఈనాడు యూనివర్సిటీలే వారికి ఆటపట్టులు. యూనివర్సిటీలే విద్యాంసుల నిలయాలు. హార్వర్డ్ యూనివర్సిటీలో, కాలిఫోర్నియా యూనివర్సిటీలో మహామేధాసంపన్నులున్నారు కనుక వాటిని గొప్ప విశ్వవిద్యాలయాలంటాము.

అయితే వారు అమరులు కారు. అందరు చేతనవారు బోధించి తీరాలి. వారు వృద్ధులైపోతారు అయిన అనంతరం కూడా యూనివర్సిటీలలో అటువంటి మహా విద్వాంసులు ఉండాలి. ఈ కారణంచేత విశ్వవిద్యాలయాలు బోధనాలయాలు.

విశ్వవిద్యాలయం విశ్వత్సనహ జంగా ఉండి, నూతన విద్యాంసులను తయారు చేస్తుండాలి. దానికితోడు అది ప్రజలతో సంబంధం కలిగి ఉండాలి. అందువల్ల విశ్వవిద్యాలయంవారూ, ప్రజలూ కూడా ప్రయోజనం పొందుతారు. ఈ కారణాల చేతనే, "పరిశోధనలు జరిపి, బోధనలు చేస్తూ, ప్రజాసేవ చేయడం విశ్వవిద్యాలయం విధి" అని మనం అంటాము.

విజయవాడలో పడగండ్ల వాన
పశుప్రదర్శనానికి అంతరాయం

విజయవాడ, మార్చి 18 : ఈ రోజు ఉదయం రుక్కుడ అనుకోకుండా ప్రచండ వేగంతో వీచిన గాలి, కురిసినవర్షంవల్ల యిక్కడ అఖిల భారత పశుప్రదర్శనం ఏర్పాటు చేయబడ్డ ఆవరణమంతా జలమయం అయిపోయింది. ఈ సందర్భంలో తాత్కాలికంగా నిర్మించబడిన వందిళ్ళు పాకలు కూలిపోయాయి.

పశువులకు మాత్రం హాని ఏమీ జరగలేదు. ఈ ఉత్సవ సందర్భములో మేలి పశువుల నిర్ణయం తదితర కార్యక్రమం యీ రోజుకు ఆగిపోయింది.

ఉరుములు మెరుపులతో కూడ యీ ఉదయం ప్రచండంగా యిక్కడ గాలి, వాన కురిసింది.

విద్యుత్తు, టెలిగ్రాఫు టెలిఫోను తీగెలు చాలాచోట్ల తెగిపోవటంవల్ల దాదాపు రెండు గంటలసేపు వీటికి అంతరాయం కలిగింది.

పట్టణంలో అనేక ముఖ్యమైన రోడ్ల మీద మోకాలుకన్నా లోతు నీళ్లు నిలిచాయి. రాకపోకలకు చాలా అంతరాయం కలిగింది.

సంగీతం.

సా : 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎవరె 6.20 వాణిజ్య వార్తలు 6.45ఎవరె 7.15 చిత్రగానం 7.30 గీతమాలిక 8.15 వాద్య సంగీతం 9.30 భక్త కనకదాసు భాగ్యం 10.35 జవగణమన.

బలము మరియు శక్తి కోసం!
Bournvita
THE IDEAL FOOD DRINK FOR STRENGTH AND VIGOUR
బోర్నవిటా
బోర్నవిటా పోషకత్వమునకు సమతుల్య సైనది, కంతరములు మరియు టిస్యూలను బలపరచుటకు ప

తాళ్ళశంకిశ హత్యకేసు

అయిదుగురిపై చార్జిషీటు దాఖలు

హైదరాబాదు, మార్చి 17 : పిఠాపురం నియోజకవర్గానికి ఉపఎన్నిక జరిగిన జోగిపేట డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాళ్లశంకిశ గ్రామంలో మాజీ సర్పంచ్ నల్లయ్య అలాగే పంచాయితీ ప్రతినిధి శ్రీ బి. పరమేశయ్య హత్య కాబడిన సందర్భంలో రాజకీయ కక్షలు మూలకలిగిన కొమ్మిడెడ్డి మరి నలుగురిపై ఐ.పి.సి. 302 సెక్షన్ క్రింద మహబూబ్ నగర్ మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. నిందితులు అందరూ పరారీలో ఉన్నారు. ఈ కేసును క్రయిమ్ బ్రాంచి సి.ఐ.డి. డి.ఎస్.పి. శ్రీ వి. పరమేశం మూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

—:—o:o—:—

ఒరిస్సా శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, మార్చి 17 : ఒరిస్సా శాసన సభకు కొత్తగా ఎన్నికైన 137 మంది సభ్యులలోను 130 మంది నేడు ప్రమాణ స్వీకారం చేశారు. నేడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరుకాని మిగిలిన సభ్యులు తరువాత ప్రమాణ స్వీకారం చేస్తారు.

ఒరిస్సా గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. ఖోస్లా సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి ఇతర సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించడానికి నియుక్తులయిన స్వతంత్ర పార్టీ శాసన సభ్యుడు శ్రీ నందకిశోర్ మిశ్రా సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

140 శాసన సభ స్థానాలలో మూడు ఖాళీగా ఉన్నాయి.

రాష్ట్రపతితో సంపూర్ణానంద్ సమాలోచనలు

న్యూఢిల్లీ, మార్చి 17: రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌ను రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ నేడు కలుసుకున్నారు. రాష్ట్రపతితో గవర్నర్ అరగంట సేపు సమాలోచనలు జరిపారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తరువాత రాజస్థాన్ పరిస్థితిని వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ సంపూర్ణానంద్ సాయంత్రం జైపూర్‌కు బయలుదేరి వెళ్ళారు.

— :o:— —

భావనగర్ నుంచి పాటిల్ పోటీ

అహ్మదాబాద్, మార్చి 17: భావనగర్ లోక్‌సభనియోజకవర్గానికి జరుగబోయే ఉపఎన్నికలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులుగా శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీమతి మనుభాయ్ షాల పేర్లు విడుదలయ్యాయని కాంగ్రెస్ వర్గాలవారు వెల్లడించారు.

హరియానా స్పీకర్‌గా రావు వీరేంద్రసింగ్

అధికార కాంగ్రెస్ అభ్యర్థి పరాజయం: పార్టీ నుంచి 13 మంది కాంగ్రెస్ సభ్యుల రాజీనామా

చండీగఢ్, మార్చి 17 :

హరియానా శాసన సభకు సభాపతిగా కాంగ్రెసు అసమ్మతి వర్గీయులు ప్రతిపాదించిన అభ్యర్థి రావు వీరేంద్రసింగ్ నేడు ఎన్నికైనారు. అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ దయా కిషన్ పరాజయం పొందారు.

ఉపసభాపతిగా ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ మన్సూర్‌సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. ఉపసభాపతిపదవికి కాంగ్రెసు పోటీ చేయలేదు. జనసంఘ వర్గం నాయకుడు డాక్టర్ పంగల్‌సింగ్ శ్రీ మన్సూర్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ లక్ష్మణ్‌సింగ్ బలపరచారు.

తమ ప్రతిపాదన 37—40 వోట్లతో వీగిపోయిందని శ్రీ భగవత్‌దయాల్ శర్మ పత్రికా విలేకరులకు చెప్పారు. 40 మందిలో 12 మంది కాంగ్రెసువారు ఉన్నారు. కాంగ్రెసు అసమ్మతి వర్గీయుల చర్య పార్టీకి ద్రోహబుద్ధితో తలపెట్టబడినదని వారు ఆరోపించారు. పటుపడి నియోజకవర్గంనుంచి రావు వీరేంద్రసింగ్ ఎన్నికైనారు. కైరాన్ నుంచి నియోజకవర్గంలో ఆయన రెవిన్యూ మంత్రిగా వ్యవహరించారు.

శ్రీ చందర్‌రామ్ నాయకత్వంలో 13 మంది సభ్యులు శాసనసభ కాంగ్రెసు పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి వీరిలో ప్రతిపక్షాలతోను ఇండిపెండెంట్లతోను కలసి బహుమతిని ఏర్పాటు చేయడానికి వారు నిశ్చయించారు.

తమ రాజీనామాల విషయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు తంతివార్తా తెలియచేశారు.

81 మంది సభ్యులుగల శాసన సభలో రాజీనామాలవల్ల కాంగ్రెస్‌పార్టీ బలం 48 నుంచి 35 కి తగ్గింది.

ప్రతిపక్షాలకు చెందిన అయిదుగురు సభ్యులుగల సమాజ్యవాద సంఘం వారినికలును కుర్చ అవతరణ రాజీనామాల విషయం పత్రికా విలేకరులకు శ్రీ చందర్‌రామ్ తెలియచేశారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయమై వేటిరాత్రి పొద్దుపోయిన తరువాత బహిరంగ సమావేశమవుతుంది. బహిరంగ సభలో ప్రస్తుతం 43 మంది సభ్యులు ఉన్నారు.

ఢిల్లీకి ముఖ్యమంత్రి పయనం

హరియానా శాసనసభ సభాపతి ఎన్నిక సమయంలో కాంగ్రెసు శాసనసభ పార్టీకి జరిగిన ద్రోహం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి వివరించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భగవత్‌దయాల్ శర్మ నేటి సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

హరియానా శాసన సభ కాంగ్రెసు పార్టీ శ్రీ భగవత్‌దయాల్ శర్మ నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటించింది. అసమ్మతి వర్గానికి చెందిన 12 మందిలోను పలువురు సమావేశానికి హాజరయి కొంత సేపటి తరువాత వెళ్ళిపోయారు.

హరియానా శాసన సభలోని కాంగ్రెస్ అసమ్మతి వర్గీయులు, జనసంఘం సభ్యులు ఇండిపెండెంట్లు నేడు ఢిల్లీ బలాన్ని పెల్చుకునే విషయంలో ప్రాథమికచర్చలు జరిపారు.

కామరాజ్‌తో నందా చర్చలు

హరియానా పరిస్థితిపై

న్యూఢిల్లీ, మార్చి 17 : హరియానా శాసన సభలో సభాపతి పదవికి జరిగిన పోటీలో అధికార కాంగ్రెసు అభ్యర్థి పరాజయం చెందిన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితిపై కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజుతో మాజీ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా చర్చలు జరిపారు.

— — o:o— —

శివరామశాస్త్రి అంతిమయాత్ర

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఏలూరు, మార్చి 17: "నా వైయోజక వర్గంలో గత అర్ధ శతాబ్దం పైగా పెరిగిన మహోజ్వాతి నేటి ఉదయం ఆరి పోయింది." అని గన్నవరం నియోజకవర్గంనుండి ఆంధ్ర శాసనసభకు ఎన్నుకోబడిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వెలగల సీతారామయ్య లూరు రాజ సాయంత్రం యుక్కడ ఆంధ్రపత్రిక ప్రతినిధికి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

"ఆంధ్ర సాహిత్య గగనం గాడ మేఘావృతమై అంధకారబంధురంగా వుంది" అంత్యక్రియలకు హాజరైన మంత్రి సాహిత్యవేత్త చెప్పారు.

మహాకవి, మహా విద్వాంసులు, మహా వేదాంతి పరమపదు, సజ్జనుడు శ్రీ వేలూరి శివరామశాస్త్రి యిక లేరు. ఆయన 76 సంవత్సరాల నిండు జీవితం అంతమయింది.

అంతిమయాత్ర

ఫిబ్రవరి 23 వ తేదీన ఆయన అంతిమ యాత్ర ప్రారంభం అయిందని చెప్పవచ్చు. తన స్వగ్రామమైన చిరివాడలో తన పోరుడు కీ. శే. చంద్రశేఖరం గృహంలో ఉన్నట్టుండి ఆయన స్థితి అయోమయం అయింది. మెదడు దెబ్బ పోయింది. ఒక్కసారి సరిగానే ఉంటూ మరు క్షణంలో ఉన్నట్టుండి మన ప్రపంచంలో వుండరు.

ఆ రోజే చికిత్సకోసం ఏలూరు తీసుకొని వెళ్ళారు. కాని అక్కడ వారంరోజులు కూడా వుండలేదు. వేరే అవాంతరంవల్ల మార్చి 3 వ తేదీ గుడివాడకు రావాల్సివచ్చింది. అక్కడ డా. అబ్బూరి వీరరాఘవయ్యవద్ద చికిత్స. చివ్వ అంతా కూడా ప్రమాద మాదనలు ఏమీలేవు. రాత్రి 10 గంటలు మొదలు 12 గంటలవరకు తన సమీపబంధువులతో కూడా భగవద్గీత ఉపనిషత్తులు పఠిస్తూనే వున్నారు. అర్ధరాత్రి అయింతరువాత కొంచెం కన్ను మూశారో లేదో తరువాత ఎప్పుడో అర్ధ నిమీలిత నేత్రాలతో ధ్యాన ముద్రలో నిమగ్నులైనారు. నాడి మందంగాకొట్టుకుంటోంది. తెల్లవారు జామున 4.30 గంటలకు డాక్టర్ వచ్చి "శాస్త్రిగారా ధ్యానంలో ఉన్నారా?" అని అడిగారు. అవును అన్నట్టుగా శ్రీ శాస్త్రి తల వూపారు. అంతే డాక్టరు పరీక్షించి లాభంలేదు అన్నారు. 6 గంటలకు బయలుదేరి 6.30 కల్లా చిరివాడలోని తన సోదరుని యింటికి తెచ్చారు. మరో 25 నిమిషాలు మాత్రమే ఆయన జీవించివున్నారు. సరిగా 6.55 నిమిషాలకు కళ్ళు వాలాయి. చెప్పరు: మూసుకున్నాయి. అంతే యిక తెలవ లేదు.

ఈ ఉదయంనుండి గ్రామస్థులు, చుట్టుప్రక్కలవారలూ తండోపతండాలగా శ్రీ శాస్త్రి భౌతిక కాయాన్ని దర్శించి కృతార్థులైనారని భావించారు. విజయవాడ రేడియో స్టేషన్ ఉద్యోగబృందం, ఆంధ్రపత్రిక ప్రతినిధి వారికి తమ జోహార్లు సమర్పించారు.

సాయంత్రం 4 గంటలకు దహనక్రియల కార్యక్రమం ప్రారంభమయింది. సోదరులకుమారులు శ్రీ వేలూరి సదానంద కర్మకాండ నిర్వహించారు. వైదికులు మంత్రపురస్సరముగా ఆయన తరువాత 5 గంటల అనంతరం కపాలమోక్షం గృహావరణ దిటి మశానానికి యాత్ర సాగించారు. మార్గమంతా కర్పూరహారతులతో గ్రుంకుతుంటగా శ్రీ శాస్త్రి భౌతికదేహం అగ్ని జ్వాలలకు ఆహుతియై పంచభూతాలలో కలిసిపోయింది.

శాస్త్రిగారు బహుభాషాకోవిదులు తెలుగు సంస్కృత భాషలేకాక, హిందీ, బెంగాలీభాషలలో కూడా చెప్పుకోదగ్గ పాండిత్యం కలవారు. విదేశభాషలలో ఫ్రెంచి, ఇంగ్లీషు అభ్యసించారు. సంస్కృతంలో శాస్త్రిగారి పాండిత్యం అమోఘం. షట్ శాస్త్రాలలో విధి, వేదాంతంలో వారు చేసిన వ్యాసాలు వారి అపార పాండిత్యానికి నిదర్శనాలు, వ్యాకరణంలో మహా భాష్యంతరువరకు మహా ప్రవచనాలు చేశారు.

శాస్త్రిగారు కవులు, కథకులు, నవలా రచయితలు. శాస్త్రిగారి కథలు,నవలలు ప్రసిద్ధం. తెలుగు కథా రచనలో వారు అతి సూక్ష్మమార్గం త్రొక్కారు. ఇంతకు "పితకా దర్వాజా" "రీకటి తప్పు" మొదలైనవి కొన్ని. శేషగిరి, మహాత్మాగాంధి ఆత్మ కథను వారు అనువదించారు. బెంగాలీ నవలలు కూడా అనువదించారు.

శాస్త్రిగారి కావ్యాలలో ఎకావళి ప్రసిద్ధం. రసగంగాధరం, ధ్వన్యాలోకం, సాహిత్యదర్పణం మొదలైన గ్రంథాలు అనువదించారు.

కింకవింద్ర ఘనాపాఠి శిష్య వరం పరంలో శాస్త్రిగారు మిగిలిన విద్వాంసులు. ప్రాచ్య, పాశ్చాత్య సాహిత్యాలు, శాస్త్రాలు అపారాలాగం ఆకళించుకున్న సహనీ. సాహితీవరులలో నిరతమైన శాస్త్రిగారు. దృఢధరణం ప్రజ్ఞావంతులు. భగోళశాస్త్రం మొదలు కళ్ళపీఠాలపై ప్రస్తావం వరకు ఆయన తరచి చూడని విషయమే లేదు.

ఆయన లేటు సంస్కృతులలోనూ, ఇటు తెలుగులోనూ కూడా చక్కని వచన రచనలో అందెవేసిన చెయ్యి. ముఖ్యంగా వారి తెలుగు వచన రచన ప్రత్యేక తీరు గలది. గిడుగు రామమూర్తిగారితరి శ్రీ శాస్త్రిగారు వ్యావహారిక వచనరచన ఎంచుకున్నారు.

సాహితీవరులలో శాస్త్రిగారు జాతీయవాది. జాతీయవాదిగానే జీవించారు. జాతీయవాదిగానే పరమపదించారు.

శాస్త్రిగారు "ధాలతి"లో ఇటీవల అందజేసిన అమూల్యమైన తత్వాన్ని మార్చి వ్యాసాలు వ్రాశారు. వారివికి వ్యాసం "బుల జిల్" ఈ వ్యాసాలలో ఆయన అరవిందుని అతిమానవవాదాన్ని చక్కటి తెలుగులో వివరించి ఉన్నారు.

శ్రీ శాస్త్రిగారి రచనలు ఏకావళికన, కథలు, గాథలు [illegible] వ్యాసాలు.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయం

త్వరలో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 17 : రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు పార్టీ అభ్యర్థులను సూచించడానికి కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ సంఘం సమావేశం త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ పేర్కొన్నారు. సమావేశం తేదీని ఒకటి రెండు రోజులలో నిర్ణయిస్తారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి తుది గడువు ఏప్రిల్ 13.

ఈశాన్య బొంబాయి నియోజక వర్గం నుంచి పార్లమెంటు స్థానానికి జరిగే ఎన్నికలలో కాంగ్రెసు పోటీ చేస్తుందని శ్రీ కామరాజ్ అన్నారు. అలాగే పార్టీ అభ్యర్థిని నిర్ణయించడం జరుగలేదు. దక్షిణ బొంబాయి నియోజక వర్గంలో పరాజయం చెందిన శ్రీ ఎస్. కె. పాటిల్ ఈశాన్య బొంబాయి నుంచి పోటీ చేయకపోవచ్చు.

యు.పి. లో భూమి శిస్తు సర్‌చార్జి రద్దు

గవర్నర్ ప్రకటన

లక్నో, మార్చి 17 : భూమి శిస్తుపై విధించబడిన 25 శాతం అత్యవసర అదనపు సర్చార్జీని, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నేడు రద్దు చేసింది.

రాష్ట్ర ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, గవర్నర్ శ్రీ విశ్వనాథదాస్ ఈ విషయం ప్రకటించారు.

ఈ చర్యవల్ల ప్రభుత్వానికి ఏటాఅయిదు కోట్ల రూపాయల మేరకు ఆదాయం తగ్గుతుంది.

(యు. ఎన్. ఐ.)

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణకు ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 17 : రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రసంగించబోవు పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశానికి హాజరు కారాదని, ఒక్క స్వతంత్ర పార్టీ మినహా పార్లమెంటులోని మిగతా అన్ని ప్రతిపక్షాలు నిర్ణయించుకున్నాయి.

రాజస్థాన్ శాసన సభను పన్నెండు చోట, అక్కడ రాష్ట్రపతి పాలన విధించి వెంటనే నిరసనగా ఈ నిర్ణయం జరిగింది.

ప్రతిపక్ష నాయకులు నేడొక ప్రకటన చేస్తూ, రాష్ట్రపతిని అగౌరవపర్చటానికి కాక, కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యను ఖండించటానికి ఈ చర్య ఉద్దేశించబడినదని తెలిపారు.

ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం త్రోసి వుచ్చింది. రాజస్థాన్ విషయంలో కాంగ్రెసు వారు తిరిగి అధికారంలోకి రావడానికి ఏలుగా జరిగిన ప్రయత్నమని పేర్కొనడం జరిగింది.

ఉపసంఘం, కమ్యూనిస్టు పార్టీ, డి. ఎం. కె., ఎస్. ఎస్. పి., సి. పి. ఐ.— మార్క్సిస్టు పి.ఎస్.పి., జంగ్లా కాంగ్రెసు, ఆర్. ఎస్. పి., ఫార్వర్డ్‌బ్లాక్, మహా గుజరాత్, జనతా పరిషత్, సోషలిస్టు యూనిటీ సెంటర్, కొందరు ఇండిపెండెంటులు ఆ ప్రకటనపై సంతకాలు చేశారు.

రాజస్థాన్‌లో కేంద్రం రాజ్యాంగ బద్ధంకాని అధికారాన్ని వినియోగించటానికి నిరసనగాను, ఉత్తరప్రదేశ్‌లో సమర్థనీయంగా జోక్యం కలుగ చేసుకోవడంలో వైఫల్యం చెందినందుకు తమ అసమ్మతిని వ్యక్తపరచడానికి పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశానికి తాము హాజరుకాని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషీ నేడు ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్‌లో శ్రీ సి. బి. గుప్తా అధ్యక్షతలో ఏర్పడిన ప్రభుత్వం అవినీతి నుంచి, రాజకీయ లంపటాలనుంచి అవిర్భవించిందని శ్రీ జోషీ అన్నారు.

నేటి సంయుక్త సమావేశానికి సభ్యులు, హాజరు కావాలని పార్లమెంటు స్వతంత్ర పార్టీ తమ సర్వసభ్య సమావేశంలో నిశ్చయించింది.

— — o:o— —

మిజో విద్రోహి వధ

26 గురి లొంగుబాటు

షిల్లాంగ్, మార్చి 17: మిజో కొండలలో విద్రోహులు దాగుకొనివున్న చోట్లపై గత రెండు రోజులుగా భద్రతాదళాలు జరిపిన దాడులలో ఒక మిజో విద్రోహి మరణించాడని, ఆరుగురు బందీలుగా పట్టుబడ్డారని, అధికారి ఒకరు నేడిక్కడ చెప్పారు.

లంగ్లేకు సమీపంలో పున్న లంగ్‌దిల్ పెర్మ్లాంగ్‌పుని గ్రామంలో 26 గురు మిజో విద్రోహులు నిన్న భద్రతా దళాలకు లొంగిపోయారు.

బందీలుగా పట్టుకున్న వారినుంచి భద్రతా దళాలు కొన్ని ఆయుధాలను, పిలు పైన పత్రాలను, దుస్తులను స్వాధీనం చేసుకొనటం జరిగింది.

— — o:o— —

మంత్రి వి. బి. రాజు పర్యటన కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 : రెవిన్యూ, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ వి.బి. రాజు మార్చి 19వ తేదీన ఇక్కడనుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెడతారు. ఆ తరువాత, ఆయన ఇరుకోడు, డోర్నాల్, లిమ్మాపూర్, పాలిట్లపూర్, దుంపలపల్లి, పెద్దగొడవర్లి, చిన్న గొడవర్లి, పుల్లూరు గ్రామాలచుకూడా సందర్శిస్తారు. ఆ రాత్రే రాజధాని నగరానికి తిరిగి వస్తారు.

కేరళకు ఆంధ్ర బియ్యం

బ్రహ్మానందరెడ్డికి సంబూద్రిపాద్ లేఖ

తిరువేంద్రం, మార్చి 17 : ఆంధ్రప్రదేశ్ నుంచి కేరళకు బియ్యం సప్లయి చేసే విషయమై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి తాను లేఖ వ్రాశానని, శ్రీ రెడ్డితో చర్చలు జరుపడానికి తాను ఈ నెలలోనే వెళ్లవచ్చునని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు ఇక్కడ చెప్పారు.

మద్రాసు నుంచి తిరిగి వచ్చి విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగించారు. ఏప్రిల్ 8, 9 తేదీలలో న్యూఢిల్లీలో జరుగబోవు ముఖ్యమంత్రుల సమావేశానికి తాను హాజరు కాగలనన్నారు.

మద్రాసు రాష్ట్రం వాగ్దానం చేసిన 18 వేల టన్నుల బియ్యం నాలుగు అయిదు వారాలలో కేరళకు చేరగలవన్నారు. ఢిల్లీలో జరిగే ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార సమస్య చర్చించడం జరుగుతుంది.

ముఖ్యమంత్రితో పాటు మద్రాసు వెళ్లిన ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ప్రాంతీయ మేనేజరు శ్రీ కె. డి. విశ్వనాథన్ నాయర్ సివిల్ సప్లయి కమిషనర్ శ్రీ సి. థామస్ కూడా తిరిగి వచ్చారు.

— — o:o— —

మంత్రి వి. బి. రాజు పర్యటన కార్యక్రమం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 : రెవిన్యూ, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ వి.బి. రాజు మార్చి 19వ తేదీన ఇక్కడనుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెడతారు. ఆ తరువాత, ఆయన ఇరుకోడు, డోర్నాల్, లిమ్మాపూర్, పాలిట్లపూర్, దుంపలపల్లి, పెద్దగొడవర్లి, చిన్న గొడవర్లి, పుల్లూరు గ్రామాలచుకూడా సందర్శిస్తారు. ఆ రాత్రే రాజధాని నగరానికి తిరిగి వస్తారు.

ఉరుగ్వే కరెన్సీ మారకం విలువ తగ్గింపు

మాంటెవిడియో, మార్చి 16: ఉరుగ్వే సెంట్రల్‌బ్యాంకు నేడు ఉరుగ్వే పీసో మారకం విలువను తగ్గించింది. దీనివల్ల అక్కడ డాలర్ విలువ 79.40 79.80 నుంచి 85—50 85—90 పీసోలకు పెరుగుతుంది.

హైద్రాబాద్ జిల్లాలో వైద్య సేవా శిబిరాల నిర్వహణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 14 : స్వతంత్ర భారత దేశం తన పౌరులకు మంచి ఆరోగ్యం కల్గించటానికి, తద్వారా మంచి జీవితాలు తయారు చేయుటకు కృషి చేస్తుంది. వ్యాధిపీడితులకు సేవ చేయటం దేవుని సేవించటమే అవుతుంది. ఈ ఆదర్శంతో సివిల్ అసిస్టెంటు సర్జనుల సంఘం ప్రజానీకానికి అజ్ఞాతంగా ఉంటూ సేవ చేయాలి. అని రాష్ట్ర ఆరోగ్య గృహ నిర్మాణ, పురపాలక నిర్వహణ శాఖల కార్యదర్శి శ్రీ లాల్ హైదరాబాదుజిల్లాలోని కీసరలో వైద్య సేవా శిబిరం ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

పోస్టు గ్రాడ్యుయేటు వైద్య విద్యార్థులు హౌస్ సర్జనులు సభ్యులై ఉన్న సివిల్ అసిస్టెంటు సర్జనుల సంఘం, పరుసగా ఈ జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మేడిపల్లి, తాండూరు, కీసరలలో వైద్య శిబిరాలు నిర్వహించింది. ప్రజలకు అంటు వ్యాధులు సోకకుండా కాపాడటంలో ఆయా శిబిరాలు గట్టి కృషి చేసినవి. గ్రామీణ వాతావరణంలో ప్రజలకు వైద్య సిబ్బంది ఎలా సేవ చేస్తున్నదీ తాండూరులో నిర్వహించిన శిబిరంలో గొప్పగా ప్రదర్శితం అయింది.

తమ ఉపన్యాసం కొనసాగిస్తూ శ్రీ లాల్ అన్ని వర్గాల ప్రజలకు, దృఢమైన శరీరం దృఢమైన మనస్సు అభివృద్ధి చెందుటకు వైద్యులకు గొప్ప అవుదార్యం అవసరమైన శక్తియుక్తులు ఉండాలని అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ వాసుదేవరావుమాట్లాడుతూ, జిల్లాలో వైద్య శిబిరాలను నిర్వహించుట ద్వారా సివిల్ అసిస్టెంటు సర్జనుల సంఘం చక్కని పని చేసిందనీ, వైద్యుల సేవా నిరతి ప్రశంసనీయమనీ పేర్కొన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ భోజ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు చిత్తశుద్ధితో కృషి చేసి వివిధ రకాల వ్యాధి బాధితులకు శ్రద్ధ భక్తులతో సేవ చేస్తున్నారని చెప్పుకొన్నారు. ఇట్టి శిబిరాల నిర్వహణకుసహాయ సహకారాలు అంద చేయుచున్నారు.

ముందుగా సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. సుదర్శనరెడ్డి మాట్లాడుతూ, సంఘ కార్య కలాపాలను గురించి వివరించారు. వైద్యుల కోర్కెల విషయంలో సానుభూతి వహించాలని ప్రభుత్వ వైద్యశాఖ కార్యదర్శికి ఆయన విజ్ఞప్తి చేశారు. రోగపీడితులకు సహాయ పడుటకు ఎల్లప్పుడు సంసిద్ధంగా వైద్యులు ఉండ గలరనీ జాతి అవసరాలను తీర్చుటకు చిత్త శుద్ధితో కృషి చేయుగలరనీ హామీ యిచ్చారు.

స్టయిపెండ్‌లను ఇచ్చి పోస్టు గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించాలని పోస్టు గ్రాడ్యుయేట్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. గోపాల కృష్ణ మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

మొదట్లో పంచాయితీ సమితి అధ్యక్షుల శ్రీ వెంకట రామిరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

అప్పుడు బియ్యం తయారీపై అంక

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 : జిల్లా కలెక్టరుపట్ల పర్మిట్ పొందిలేకుండ రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ ఏ వ్యక్తి మొదటి పంట లేదా రెండవ పంట ధాన్యం నుంచి అప్పుడు బియ్యం తయారుచేసేందుకు ప్రయత్నించటం గాని, ప్రోత్సహించటం గాని కూడదని 1967 ఆంధ్రప్రదేశ్ అప్పుడు బియ్యం, చిట్టుడుకు బియ్యం అంక్షల ఉత్తర్వు నిర్దేశించింది.

ఈ ఉత్తర్వు 1967 ఫిబ్రవరి 6వ తేదీన అమలులోకి వచ్చింది. 1967 డిసెంబరు 31వ తేదీవరకు అమలులో ఉంటుంది.

— — o:o— —

షిల్లాంగ్, మార్చి 16: అస్సాంరాష్ట్ర భద్రతా సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత కొత్త మంత్రివర్గం ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బి. పి. దారిజా పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

పార్లమెంటులో క్రమశిక్షణ

కాంగ్రెస్ సభ్యులకు మొరార్జీ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 17: పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు క్రమశిక్షణలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పవలసివుందని, సభా మర్యాదకు భంగం కల్గించే విధంగా ప్రవర్తించరాదని, ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో చెప్పారు.

— — o:o— —

ఉప్పుడుబియ్యం తయారీపై అంక

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15 : జిల్లా కలెక్టరుపట్ల పర్మిట్ పొందిలేకుండ రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ ఏ వ్యక్తి మొదటి పంట లేదా రెండవ పంట ధాన్యం నుంచి ఉప్పుడు బియ్యం తయారుచేసేందుకు ప్రయత్నించటం గాని, ప్రోత్సహించటం గాని కూడదని 1967 ఆంధ్రప్రదేశ్ ఉప్పుడు బియ్యం, చిట్టుడుకు బియ్యం అంక్షల ఉత్తర్వు నిర్దేశించింది.

ఈ ఉత్తర్వు 1967 ఫిబ్రవరి 6వ తేదీన అమలులోకి వచ్చింది. 1967 డిసెంబరు 31వ తేదీవరకు అమలులో ఉంటుంది.

— — o:o— —

ఉద్దంపూర్ నుంచి కరణ్‌సింగ్ పోటీ

న్యూఢిల్లీ, మార్చి 17: జమ్మూ రాష్ట్రంలోని ఉద్దంపూర్ విధానసభనియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేస్తానని, కేంద్ర పర్యాటక శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నేడిక్కడ తెలిపారు. ఈ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు కాంగ్రెసు బ్రిగేడియర్ ఖుషాల్‌సింగ్ సభ్యత్వానికి రాజీనామా చేస్తారు.

'సమర్థుడైన అధికారి వుంటే ప్రమాదం తప్పి వుండేది'

జగదల్‌పూర్ సంఘటనలపై న్యాయమూర్తి పాండే అభిప్రాయం

భోపాల్, మార్చి 17 : బస్తర్ జిల్లా కేంద్రమైన జగదల్‌పూర్‌లో గత మార్చి 25వ తేదీన జరిగిన "విషాదకర సంఘటనపై, ఏకసభ్య దర్యాప్తు సంఘం అధ్యక్షుడు న్యాయమూర్తి కన్హయ్యాలాల్ పాండే ఆంక జేసిన నివేదికను ప్రభుత్వం నేడు విడుదల చేసింది.

లాఠీప్రహారం ఆవరణలోని పోలీసు బృందంపై ఆత్మాయిక చేసే అధికారి అనుభవం కలవాడు, పోలీసు బృందాలను అదుపులో పెట్టగలిగిన స్థితిమతి గలవాడు అయి వుండ్లయితే ఆ విషాద సంఘటనలు సంభవించే ఉండేవి కావని న్యాయమూర్తి పాండే పేర్కొన్నారు.

1966 మార్చిలో పోలీసులకు, ఆదివాసులకు మధ్య జరిగిన సంఘర్షణల గురించి శ్రీ పాండే దర్యాప్తు జరిపారు. ఆయన నివేదిక 156 పుటలు ఉన్నది.

అల్లర్లు ఫలితంగా ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొనడంలో అధికారులు అవలంబించిన "లోపకరమైన" చేశారని శ్రీ పాండే అభిప్రాయపడ్డారు.

పోలీసుల కాల్పుల తర్వాత మేజిస్ట్రేటు గాని, పోలీసు అధికారులు గాని 444 సంబరో పోలీసు నిబంధన క్రింద సమర్పించవలసిన నివేదికను సమర్పించడం జరుగలేదని ఆయన వెల్లడించారు. కాగా మహారాణి ఆదివాసులతో చేర్చబడిన పెద్దమంది అదివాసులను గాయాలు పరుచుకొనడమే కాక మొండే ఉద్యోగాలకు రాజీనామా చేశారని కూడా ఆయన తెలిపారు.

ఉద్దంపూర్ నుంచి కరణ్ సింగ్ పోటీ

న్యూఢిల్లీ, మార్చి 17: జమ్మూ రాష్ట్రంలోని ఉద్దంపూర్ విధానసభనియోజకవర్గంనుంచి లోక్‌సభకు పోటీ చేస్తానని, కేంద్ర పర్

గంటల పంచాంగం

శ్రీవరాభవనామ సం. పాల్గుణమాస శుక్ల పక్షమి
1967 వ సం. మార్చి 19 ఆదివారం
అది. అష్టమి: రా. 2.7, వర్జ్యం: సా. 5.47, వర్జ్యం: రా. 2.21 మొదలు 3.59 వరకు.

1967 సం. మార్చి 20 సోమవారం
పౌష. బహుళ: రా. 1—40, అర్ధ: సా. 6—15, వర్జ్యం రా. 6—4 మొదలు

ఆంధ్రపత్రిక

ఓరులేయవి యొనరించిన
పరివార యుధిష్ఠిరుడు తన మనంబునకును దా
కొరులకు నవి పేయుకునికి
నరయంబుడు పరమ ధర్మ వశములకెల్లన్
(మహాభారతము)

శ్రీవరాభవనామ సం. పాల్గుణమాస శుక్ల, అష్టమి
ఆదివారం

కేంద్రము- రాష్ట్రాలు

—:o:—

ఎన్నికలకు ముందు, ఎన్నికల అనంతరం కూడా, దేశంలో అయా రాష్ట్రాలలో రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలను ఇవ్వడం అవసరమన్న వాదం ఒకటి వినిపిస్తూ వస్తున్నది. ఎన్నికల తర్వాత దేశంలో కొన్ని రాష్ట్రాలలో వేరువేరు పార్టీలు, సంఘటనల ప్రభుత్వాలు ఏర్పడిన కారణంచేత ఈ సమస్య ఒకవిధంగా జటిలం అయ్యే పరిస్థితి కూడా కన్పిస్తున్నది. ఇరుపక్షాలు అధికారంలోనికి వచ్చిన రాష్ట్రాలలో కొందరు — అధికారంలో ఉన్నవారు శాకపోయినా—కేంద్రంలో పోరాటం ధ్యేయంగా మాట్లాడటం కూడ కనిపిస్తున్నది. ఇట్లా మాట్లాడటం ఉత్ప్రేరకంయొక్క లక్షణం అనుకొన్నా దేశంయొక్క పరిస్థితి అనుసరించి నాయకులు అట్టివారిని మందలించి సరైన పద్ధతిలో పెట్టవలసినలవసరంగా కన్పిస్తున్నది. భారతదేశంలో లిఖితపూర్వకమైన రాజ్యాంగం అమలులో ఉంది. అందులో రాష్ట్రాల అధికారాలేమో కేంద్రం అధికారాలేమో రాష్ట్రాలయొక్క, కేంద్రంయొక్క సమిష్టి అధికారాలు ఏమో వివరింపబడి వున్నాయి ఇప్పటరాష్ట్రాలకు తక్కువ అధికారాలుఇచ్చింది లేదు. కేంద్రానికి ఎక్కువ అధికారాలు ఉండటం అన్నదీ లేదు. ఇప్పట రాష్ట్రాలు కేంద్రంలో ఒక విధమైన సయోధ్యతో సహకారంతో పనిచేయడం అన్నది ఉద్దిష్టమైనదిగా ఉంది. కాని మద్రాసు గవర్నర్ ఆ రాష్ట్ర శాసన సభలో ప్రసంగిస్తూ చెప్పిన కొన్నిమాటలను బట్టి చూస్తే రాష్ట్రాల అధికారాలు ఎప్పటో కుంచించబడినట్లు వానిని ఇప్పుడు పునరుద్ధరింపవలసి ఉన్నట్లు అర్థం వచ్చే భావన ఒకటి విద్యమానం అవుతున్నది. ప్రణాళికా నిర్వహణకు రాష్ట్రాలకు రాజ్యాంగం ఇచ్చిన ఈ అధికారాలకు సంబంధం కిందని అనలేము రాష్ట్రాల అధికారాలు రాజ్యాంగంలో నిబంధనబడి వున్నాయి అదేవిధంగా కేంద్రము రాష్ట్రముల మధ్య సంబంధాలుకూడా ఆ రాజ్యాంగంలోనే నిబంధింపబడి వున్నవి పూర్వం రాజ్యాంగం సరిగా అమలు జరగలేదంటే అది వేరే విషయం ఇప్పుడు ఆ రాజ్యాంగం సుస్థిరం అయి అమలుకు గేటజ్జ ఇటు కేంద్రమూ ఇటు రాష్ట్రాలు మారుతూ వస్తూ వుంటుంది.

రాష్ట్రాలకు కేంద్రానికి మధ్య ఆర్థిక రూపమైన సంబంధాలు ఉన్నాయి అంటేనే వికేంద్రీకరణ రాజ్యాంగం వలన ఫెడరల్ కమిషన్ సిఫార్సుల వలన, ఒక రాష్ట్రం తగిన ఆదాయాన్ని సంపాదించలేకపోవడం మొదలైనవి ఏవన్నా ఉంటే అవి ఆ రాష్ట్రం లోపం కాని కేంద్రం లోపం అని లేకుండా సంబంధపరిగా ఎండీచుకోలేని రాష్ట్రాలు. సత్యమైన ధాన్యం తిరుగుతో కొట్టుకుపోతున్న రాష్ట్రాలు. తమకు కావలసిన డబ్బుకు ఆహారధాన్యాలను సమకూర్చవలసిన బాధ్యత అంతా ప్రధానంగా కేంద్రానిది అని భావిస్తుంటే ఆ రకమైన రాష్ట్రాలు తమ బాధ్యతలను పాటించడానికి సంసిద్ధం కావడం లేదని మాత్రమే అర్థం చేసుకోవలసిన పరిస్థితి తటస్థం అవుతుంది. ఈ విషయంలో కేంద్రాన్ని కూడా విమర్శించవలసిన అవసరంఉంది. ఇంతవరకూ ఆహార రంగాన్ని కేంద్రం అశ్రద్ధ చేయటంవలన తరుగు రాష్ట్రాలు మిగులు రాష్ట్రాలమీద తమకు ఏదో పెద్దఅధికారం ఉన్నట్టు వ్యవహరిస్తూ రావడం జరుగుతున్నది. దేశంలో ఏ రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి ఉన్నా తక్కిన దేశం అంతా ఆ రాష్ట్రాన్ని ఆదుకోవడం మామూలు మర్యాద అది పాటింపబడుతూనే ఉన్నది ఇటువంటి విషయాలను గమనించకుండా రాష్ట్రాల హక్కులను గురించి పెద్ద చేసి మాట్లాడడంలో సందర్భశుద్ధిగాని ఔచిత్యంగాని కన్పించదు దేశంలో ఒక్కటే ఆరా రాష్ట్రాలలో కొందరు తమ రాష్ట్రంవల్ల విదేశీ ద్రవ్యార్జన అంటూ సాధ్యం అవుతున్నదిగనుక కేంద్రం ఆహారధాన్యాలను సరఫరా చేయలేకపోతే అవి విదేశీ ద్రవ్యాన్ని తమకు ఇచ్చివేయాలని అడిపెట్టి తాము బియ్యం మొదలైనవి కొనుక్కొగలమని అనడం కూడా గోదరిస్తున్నది ఈ రకమైన ఆలోచనలో వున్న అర్థాన్ని గూర్చి వేరే చెప్పనక్కర లేదు. దేశంలోగాక ప్రపంచంలో కూడా ఒకరకమైన సరుకుతక్కువ సరఫరాలోఉన్నప్పుడు ఈ పరిస్థితిని తిట్టుకోవడం ఎట్లా అని బుద్ధిమంతులు ఆలోచనచేస్తారు కాని మన దేశంలో ఆ ఆలోచనలు పైన పేర్కొన్న పద్ధతి విపరీతి ధోరణిలో పడిపోతున్నాయి

ఇప్పుడు ఎన్నికల అనంతరం దేశంలో ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా అటు కేంద్రమూ ఇటు రాష్ట్రమూకూడా బాధ్యతకలిగి వ్యవహరించవలసి ఉంది అంతేగాని ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన స్వార్థాన్ని సాంత ప్రయోజనాన్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తే అది రాజ్యాంగం అమలుజరగడం కాదు; దేశంయొక్క పరిస్థితి తెలిసి వ్యవహరించడమూ కాదు. ఇపుడు దేశంలో అయా రాష్ట్రములలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలు పూర్వంఇప్పుడు కూడా తాము విమర్శిస్తూఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలకన్నా కార్యకారిత్వంతో దక్షతతో వ్యవహారాలను సంబాళించుకోగలమని నిరూపించుకొన్నప్పుడే వారి విమర్శలు వారి కార్యక్రమములు సవ్యమైనవన్న నిరూపి వస్తుంది పూర్వపు అయా రాష్ట్రాలలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదానిక కేంద్రం మీద నేఆధారపడుతూవచ్చాయి అంటే ఇప్పుడు ఈ కొత్తగా ఏర్పడిన ఇతర పక్షాల సంఘటనల ప్రభుత్వాలు కూడా అంతకన్నా వేరే ఆలోచనను ఏమి చేసున్నాయన్న ప్రశ్న ఉదయించుకోకుండా కూడా మానుకోవాలి. కానిఇంతవరకు అయా రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన వేరు వేరు పక్షాలధోరణులను చూడగా ఇటువంటి స్వోపజ్ఞకి మైన ఆలోచనా పద్ధతి జోలికి వీరుపోతున్న జాడ కన్పించదు ఇందుకు కారణం ఏమో తెలియదు. ఎక్కువ అధికారాలు లేనందువల్ల ఉపజ్ఞ పెరగడం లేదంటూ, ఉన్న అధికారాలు చాలవంటూనా? అసలు రహస్యం ఏమిటంటే ఉన్న అధికారాలను సవ్యంగా నిర్వహిస్తే లేని అధికారాలు లేకుండా ఎక్కువ పనులు జరుగుతాయి ఇప్పుడు కావలసింది శ్రద్ధ; అధికారాలు కాదు, అధికారాలు అందరివీను ఎంచేతనంటే రాష్ట్రాలు లేక కేంద్రమూ కేంద్రమూ లేక రాష్ట్రాలు లేవు శ్రద్ధఉన్నది ఉంటే అధికారాలూ వద్దని యోగ్యంఅయి దేశానికి ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ప్రజాస్వామ్యం ఫలిస్తుంది.

సికియాంగ్ : చైనా, రష్యా తగాదా

చైనా రష్యా దేశాలమధ్య నెలకొనివున్న వుద్రిక్త సాయుధ సంఘర్షణలోకి మారేషియంలో, సికియాంగ్, సోవియట్ టర్కిస్తానీల మధ్యవున్న సరిహద్దు వెంబడి ఆ సంఘర్షణ జరిగే ప్రమాదం ఎక్కువగా వున్నది ఈ రెండు ప్రాంతాల మధ్య రెండువేల మైళ్ళ దూరపు సరిహద్దు వున్నది.

శ్రీ ఎడ్గార్ బుకానన్

మాస్కో ప్రస్తుతం ఎవరితోనూ సమాధానపడివచ్చే దోరణిలోలేదు. ఈస్థితిలో చైనా, రష్యాల మధ్య సాయుధ సంఘర్షణ జరిగే రోజు అట్టే దూరంలో లేదన్నట్టు కనబడుతున్నది. ఈ రెండు కమ్యూనిస్టు దేశాల మధ్య ఈ ప్రాంతంలో సాయుధ సంఘర్షణ జరిగే అవకాశం ఎక్కువగా వున్నది. సరిహద్దును యిరువైపులా అల్ప సంఖ్యాక వర్గాల వారు నివసిస్తున్నారు. వీరిలో చాలామంది ఇస్లాం మతస్తులు. వీరికి చైనీయులకు లేదా వున్నది. వీరికి, రష్యన్లకు కూడా లేదావున్నది. వీరిది వేరేజాతి.

సికియాంగ్‌లో అశాంతి నెలకొని వున్నది. శతాబ్దాల తరబడి ఈ ప్రాంతాన్ని ఒకసారి రష్యన్లు మరొకసారి చైనీయులు మార్చి మార్చి పాలిస్తూవచ్చారు. స్థిరమైన పరిపాలన లేకపోవటంవల్ల సికియాంగ్ అశాంతికి నిలయమైంది. ఇప్పుడు ఈ సరిహద్దును గురించి చైనా, రష్యాలు తీవ్రంగా తగాదాలు పడుతున్నాయి. తత్ఫలితంగా సికియాంగ్ ప్రజలలో కొత్తరకమైన జాతీయభావం నెలకొన్నది.

ఇటీవలి సంవత్సరంలో చైనా ప్రజలు విస్తారంగా సికియాంగ్‌లోకి వలసవెళ్ళారు. చైనా అధికారులు సికియాంగ్ రాష్ట్రం నుండి వెళ్లిపోయారు. అందుకు పరిహారంగా చైనీయులు రష్యన్లకు 90 లక్షల రూబుళ్లను వెల్లించుకున్నారు.

20వ శతాబ్దంలోని మొదటి రెండు దశాబ్దాలలో యుద్ధోన్మాదుడైన చైనా ప్రభువులు, ముస్లింలు తిరుగుబాటుదారుల అధికారం కొరకు కొట్లాడుకోవటంతో సికియాంగ్‌లో అల్లకల్లోలం ఏర్పడింది. 1933లో దక్షిణ సికియాంగ్‌లోని యుఘుర్లు స్వతంత్ర ముస్లిం తూర్పు టర్కిస్తాన్ రిపబ్లిక్‌ను వెంకొల్పారు. దీనికి కాష్‌గర్ రాజధానిగా ఉండేది. ఈ కొత్త ప్రభుత్వం చైనీయుల నందరినీ వెళ్లగొట్టాలని, ఇటు చైనీయులకు అటు రష్యన్లకు వ్యతిరేకంగా ఉండే విధానాన్ని అనుసరించాలని అనుకున్నది. అందుకు ఒక కార్యక్రమాన్ని తయారుచేసుకున్నది.

తూర్పు టర్కిస్తాన్ ఒక విధాన తిరిగి సరికి పతనమైపోయింది. తూర్పు టర్కిస్తాన్ స్వతంత్ర రాజ్యంగా ఉండాలన్న వర్గాలు స్వతంత్ర రాష్ట్రంగా ఉండాలన్న వర్గాలు తమలో తాము కలహించుకున్నాయి. యుఘుర్ సైన్యాలు ఒక వైపు, టుంగన్, కజక్. రష్యన్ సైన్యాలు ఒకవైపు ఉండి యుద్ధంచేశాయి. 1934లో చైనీయుడైన ముస్లిం జనరల్ మాచుంగ్‌యింగ్ టుంగన్ సైన్యాలను పంపి కాష్‌గర్‌ను ఆక్రమించుకున్నాడు. ఆయనకు జపాన్ సాయపడింది.

1934లో మొట్టమొదటిసారిగా సికియాంగ్‌లో కమ్యూనిజం కాలుపెట్టింది. షెంగ్‌షిహ్‌సాయ్ రష్యన్ సైన్యంలోని ఎనిమిదవ రెజిమెంటు, చైనా కమ్యూనిస్టుపార్టీ వారుకల మద్దతుతో కాష్‌గర్‌నుండి హామింగ్ ఇంగ్‌ను తరిమికొట్టారు. సికియాంగ్ 'స్వతంత్ర రాష్ట్రం ఆయన చేతిలోకివచ్చింది. ఈ అధికారాన్ని ఆయన తనంతటతానే తీసుకున్నారు. వియంతృత్వాన్ని చెలాయించారు. సికియాంగ్ తూర్పు కొనన ఉన్న ప్రాంతాన్ని ఆయన ఆక్రమించుకున్నారు. సికియాంగ్‌కు చైనాలోని ఇతర ప్రాంతాలలో ఎటువంటి సంబంధములు లేకుండా చేయడానికి ఆయన ఈ పని చేశారు.

ఈ విధంగా అప్పుడు చైనాలో ఉన్న చాంగ్‌కైషేక్ కేంద్రప్రభుత్వానికి సికియాంగ్‌పై ఆధిపత్యం లేకుండాపోయింది. సికియాంగ్ అప్పట్లో షెంగ్ ఆధిపత్యం క్రింద ఒక స్వతంత్ర రాష్ట్రంగా ఉంటూ వచ్చింది. షెంగ్ రష్యాకు అనుకూలమైన వైఖరిని అనుసరించారు. జపాన్ సామ్రాజ్య విస్తరణను ప్రతిఘటించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధం రావటంతో హిట్లర్ తన సైన్యాలను మధ్యఆసియా వైపుకు నడిపించటంతో షెంగ్ హిట్లర్ పక్షంలో కలసిపోయి తమ కమ్యూనిస్టు మిత్రులు, అనుయాయులను సంహరించివేశారు. అలా చంపివేయబడిన వారిలో హామోటుంగ్ సోదరుడు మావో సే మైన్ ఒకరు.

చాంగ్‌కైషేక్ తిరిగి అధికారాన్నిసంపాదించుకొనటంతో 1942లో షెంగ్ పదవీచ్యుతుడైనాడు. తర్వాత రష్యా సికియాంగ్‌లో చైనీయులుకాని ముస్లిం జనాభాకు చైనీయులంటే ఉన్న ద్వేషభావాన్ని రెచ్చగొట్టడం ప్రారంభించింది. సికియాంగ్‌లో కొత్తగా తిరుగుబాటులేవైనా లేస్తే వాటికి మద్దతు పడటం ప్రారంభించింది.

1943లో కజక్‌లు రష్యా, మంగోలియాల సహాయంతో, సోవియట్ కజక్‌స్తాన్ రాజధాని అల్మాఅటాలో సికియాంగ్‌లోని విమోచన సంఘం' ఒకదానిని ఏర్పాటుచేశారు. కజక్‌లు 1944 సెప్టెంబరులో సికియాంగ్ వాయువ్య భాగంలో ప్రవేశించారు. మరో రెండు మాసాలతర్వాత రెండవసారి తూర్పు టర్కిస్తాన్ రిపబ్లిక్ అవతరించింది. రష్యా శతఘ్నిదళాల సహాయంతో కజక్ తిరుగుబాటుదారులు కుల్జా పట్టణాన్ని ఆక్రమించుకున్నారు. దానిని కొత్త రిపబ్లిక్‌కు రాజధానిగా చేశారు. ఒక యుఘుర్‌ను ఈ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆయన పేరు అహ్మద్జాన్. కాని మితవాదులు అతివాదులు మధ్య చీలికలు రావటంతో ఈ రిపబ్లిక్ బలహీనమైపోయింది. 1949లో మావో సేటుంగ్ సైన్యాలు సికియాంగ్‌ను ఆక్రమించుకున్నాయి. సికియాంగ్‌లోని మెజారిటీ జనులలో పుష్కలమైన అసంతృప్తిని రెచ్చగొట్టి పెద్దపెట్టున విద్రోహ కార్య కలాపాలు చేయిస్తున్నారని సైఫుద్దీన్ అజిజ్‌ను 1964 ఏప్రిల్‌లో వాలాల్ కైనా అధికార పార్టీ సంస్థ వ్రాసింది

ఇప్పుడు సైఫుద్దీన్ మావో పక్షం నుండి విడిపోయినట్లు కనబడుతున్నది. సోవియట్ మేజర్ జనరల్ తాయ్‌పాన్ ఇదివరలో చైనా సైన్యంలో పనిచేసిన మేజర్ జనరల్ మాలంగ్‌తాయ్ (మావోయే అయినే) ఒకసారి చైనా పక్షంలో మరొకసారి రష్యా పక్షంలో వున్నారు. సికియాంగ్ పరిపాలకులకు వీరి జీవితాలు ఒక పజూ నాను ఏర్పాటు చేస్తాయేమో!

తాయ్ పాన్ రష్యా గూడచారి శాఖ ఎం. వి. డి. ప్రతినిధిగా పనిచేశారు. 1944లో కెండవసారి 'తూర్పు టర్కిస్తాన్ రిపబ్లిక్' నిర్మాణంలో ఈ పాత్రలో ఆయనకు సంబంధం వున్నది. అందుకు రష్యా ఆయన హెడ్‌ను కర్నల్ హోదాకు పెంచింది. రష్యా ఏమోచన వత్తరు ఆయనకు బహూకరించ బడింది. సికియాంగ్‌లో మావో సైన్యం ప్రవేశించగానే తాయ్ పాన్ చైనీయుల పక్షంలో చేరిపోయారు.

మావో పరిపాలన రావటంతో ఆయన మేజర్ జనరల్ అయినాడు. సికియాంగ్ యుఘుర్ స్వపరి పాలన ప్రాంతీయ మండలిలో సభ్యత్వం లభించింది. తర్వాత ఆయన గమ్మత్తుగా రష్యన్ పక్షంలో మేజర్ జనరల్ జాన్ తాయ్‌పాన్ పేరుతో కనబడ్డారు. సికియాంగ్ లోని అశాంతిని గురించి చైనా కన్న వ్యతిరేకంగా ఆయన ప్రాసిన వ్యాసాన్ని కజక్‌స్తాన్ 'ప్రావ్దా 196 సెప్టెంబరులో ప్రచురించింది. ఇప్పుడు ఆయన సికియాంగ్ విమోచన సేన'కు నాయకత్వం వహిస్తున్నట్లు వార్త వచ్చింది.

ప్రస్తుతం చైనాలో అధికారం కోసం పోరాటం జరుగుతున్నది. ఈ పోరాటంలో చైనా కేంద్రప్రభుత్వం బలహీనం కావటం చైనా, రష్యాల మైత్రికటి ఒప్పందం భగ్నం కావటం—వీటివల్ల చైనా రష్యాల మధ్య పుష్ట సికియాంగ్ రాష్ట్రానికి మధ్య చైనా, రష్యాల శత్రుత్వం మధ్య పలిపోయే పరిస్థితి దాపురించింది.

సికియాంగ్‌లో కమ్యూనిస్టు చైనా, రష్యాలు సాయుధ సంఘర్షణకు పూనుకుంటే దని పరిణామాలు విస్తృతంగా వుంటాయి. ప్రపంచమంతటికీ ఈ పరిస్థితి ప్రమాదకరంగా వుంటుంది.

లేఖలు

వసూలుచేసిన అదనపు శిస్తు వాపసుచేయాలి

ఆర్యా!

మాకడపజిల్లాలో అదనపుశిస్తుచట్టం పాసయినది లగాయతు శిస్తు రెవిన్యూ ఇన్స్పెక్టర్ల నందర్నాలలోనూ చాలపటుకు రెవిషన్ ఇన్స్పెక్టరు వసూళ్లు జరుపబడ్డాయి. ఈ అలుముదేళ్లలో రెండు వ. రాలు—పులివెందల, కమలాపురం, రాయచోటి, బద్వేలు, జమ్మలమడుగు (ముద్దనూరు సర్కిల్ కాకుండా) రాయలాలాకాలలో మెట్ట ప్రాంతాలలో మూడేండ్లు కరువు రావడంగాని, ఆనావృష్టి అకాలవృష్టి మూలకంగా పంటలు పోవడంగాని, అంతో ఇంతో పండటంగాని జరిగింది. కాని రెవిన్యూ అధికారులు ఇవన్నీ స్వయంగా పరిశీలించి రిమిషన్ సిఫారుచేయక పోవడం దురదృష్టం రైతాంగం పర్డ డబ్బులలేక ఎవ్వో యాతనలుపడ్డవ్వా లెక్కచేయక విత్తనాల కుంచుకున్నవేరు పెసగాయల్ని తిండిగింజలకని అట్టే పెట్టుకున్న ధాన్యాలను అమ్మింది ఆదనపు వసూల చట్టం మేరకు జప్తుపోటీసుల చేతుపట్టుకొని సంవత్సరం పొడుగునా ఎప్పుడు పడితే అప్పుడు శిస్తు వసూళ్లు కొనసాగించబడ్డాయి. (క్రితం సం.రం పులివెందల, జమ్మల మడుగు, కమలాపురం తాలూకాలలో రెవిషన్ యివ్వబడ్డ గ్రామాలలో తోటపైరులు పేరున, కల్లాలపేరున పెసలపేరున, పాతబాకాయిల పేరున చీనీ చెట్లు ఎండిపోతూ, బావులలో నీరు ఇంకిపోతూవుంటే అష్టకష్టాలుపడి లోతుచేయించుకుంటూ ఆగావట్టనపడ్డన్న రైతాంగం మండి వన్నల వసూలు చేసిగాని ఆయిలు యింజన్లకు కిరసనాయిలు కూపన్లు ఇవ్వబడలేదు. ఇన్సులాయిన్యాలకుగురికావడంవల్ల వసూలు చేయబడ్డ ఈ అదనపువన్ను మొత్తాలను సుప్రీం కోర్టువారి తీర్పు దృష్ట్యా పాత రేట్లు ప్రకారం మరుకట్టుకోబడి, అదనంగా వేసినవి తక్షణమే రైతాంగానికి వాపసు ఇవ్వడం ఎంతో న్యాయము.

పెన్నతోట వెంకటరెడ్డి
కార్యదర్శి
కడప జిల్లా కమ్యూనిస్టు కమిటీ

గ్రామోద్యోగులు

ఆర్యా!

"ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్మానాన్ని ధృవపరుస్తూ సుప్రీంకోర్టు అదనపు శిస్తులు చట్టాన్నిరద్దు చేసింది. 1962 నుండిఅదనపు శిస్తుల చట్టం ద్వారా వసూలు జేసినపైకము రైతులకు ప్రభుత్వము బాకీపడియున్నది. ఈ పైకమును, రైతులు, ఇకపిద 62 సంవత్సరము క్రితంవుండిన భూమిశిస్తు ప్రకారం చెల్లించవలసిన శిస్తులకు జమచేసికోవలసినదిగా సుప్రీంకోర్టు ఉత్తర్వుజేసింది. కాబట్టి రైతులకు బాకీవున్న పైకం వీరేరకు ప్రభుత్వమునకు భూములపై ఎలాటి పన్నులైనను చెల్లించనినిలేదు.

చిత్తూరు జిల్లాలో పుత్తూరు తాలూకా కార్యాలయం 4.3.67 వ తేదీ ఒక ఉత్తర్వును గ్రామోద్యోగులకు జారీ జేసినది. దానిని పరిశీలించగా అందులో... యావన్మంది గ్రామోద్యోగస్థుల ఆదనపు శిస్తు వసూలు మాత్రం నిలుపదల చేయవలయునని ఇందు సూచాయముగా తెలుపబడ్డెనని" అని వున్నది. దీనినుపయోగించి 62 సం. క్రితం వుండినట్లే ప్రకారం భూమి శిస్తును వసూలుచేయవచ్చు. ఈ తాకీదు సుప్రీంకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా వున్నది. మరికొన్ని ప్రాంతాలో పాత పన్ను, కొత్తపన్ను, రెండింటినీ వసూలు జేస్తుండటం అతి దారుణం. కొందరు గ్రామోద్యోగులు తమ కేలాటి ఉత్తర్వులు రాలేదని చెప్పుచున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణం సుప్రీంకోర్టు ఉత్తర్వు ప్రకారం భూములపై ఎలాటి పన్నులను రైతులవద్దనుండి వసూలు చేయరాదని గ్రామోద్యోగులకు సరియైన ఉత్తర్వులను జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను.

(చిత్తూరు) కె. బి. సిద్దయ్య
జిల్లా స్వతంత్ర పార్టీ

అవిశ్వాస తీర్మానం

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు శ్రీ కర్నీసింగ్ కూడా ఈ మాటనే బల పరచారు.

లోక్ సభ కార్యక్రమాలకు సంబంధించి నంతవరకూ నేటికి, మంత్రి లోపాలుతేడు ఏమీ లేదని శ్రీయుతులు లక్కిండన్ పంజియార్ (మార్క్సిస్టు), హీరా బారువా (పి. ఎస్. పి.) వాదించారు. సభ కార్యక్రమాల పట్టికలో ఎక్కువ కార్యక్రమాలను పేర్కొన్నదనీ, అందువల్ల నేడు లోక్ సభ పని చేయటం లేదనటం అవివేకంగా చెప్పారంటే నిజం కాదనీ వారు అన్నారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ (మితవాద కమ్యూనిస్టు) మాట్లాడుతూ, గతంలో కూడా ఒకసారి ఇలాంటి సంఘటనే జరిగిందన్నారు. కార్యక్రమాల పట్టిక ఈనాడు ఉన్నంత "సమృద్ధంగా" ఆ రోజున లేకపోయినప్పటికీ, లోక్‌సభ సమావేశం ప్రారంభమైన రోజునే నాయిదా తీర్మానాలు ప్రతిపాదనకోసం సభవారు ఆనాడు అనుమతించారని తెల్పారు.

అందువల్ల సభపతి ఇలాంటి తీర్మానాలను అనుమతించడానికి కేవలం సాంకేతిక కారణాల దృష్ట్యా అభ్యంతరపెట్టే లేదని కూడ ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో గవర్నర్ తీసుకున్న చర్య ప్రజాస్వామ్య దోరణికే వ్యతిరేకంగా ఉన్నదనీ, సత్యతలో కూడిన రాజకీయ జీవన విధానానికి అది భంగం కలిగిందనీ శ్రీ ముఖర్జీ వివరించారు.

ఈ దశలో ప్రధాన మంత్రి కల్పించుకుని, అవిశ్వాస తీర్మానాలపై చర్చ కోరి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదన్నారు. సభపతి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఈ తీర్మానాలను సోమవారంనాడు పరిశీలించడానికి ప్రతిపక్ష సభ్యులు ఇంతకు ముందు అంగీకరించారనీ, అయితే ప్రభుత్వం సుముఖంగా ఉన్నది కనుక ఇప్పుడే వాటిని స్వీకరిస్తున్నామనీ అన్నారు.

తీర్మానాన్ని సభపతి అనుమతించేముందు సభ నిర్వహణ సూత్రాలపై 40 నిమిషాల పాటు చర్చ జరిగింది.

సభపతి శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, పార్లమెంటు ఉభయ సభల సమిష్టి సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగించే రోజున, సభలో నాయిదా తీర్మానాలపై చర్చ జరగక పోవటం సభా సాంప్రదాయాలలో ఒకటని తమకు తెలియపరిచిందన్నారు.

కేంద్ర ఉపమంత్రులు

(1 వ పేజీ తరువాయి)

వ్యాపారశాఖ, శ్రీ ఎస్.సి. జమీర్—రైల్వేశాఖ, శ్రీమతి నందినీ సతపతి—రేడియో, సమాచార శాఖ, శ్రీ టి.ఎస్ సూర్తా—ఆరోగ్యం, కుటుంబ నియంత్రణం సర్దార్ ఇక్బాల్ సింగ్—నిర్మాణాలు, గృహవసతి, సరఫరాలు శ్రీ కె.ఎస్. రాధస్వామి—దేశీయాంగశాఖ, డా. (కుమారి) సరోజినీమహిషీ—ప్రత్యేకించి ఏ శాఖలేదు. శ్రీ మహమ్మద్ షాఫీఖురేషీ—రాజీనామా.

పార్లమెంటరీ వ్యవహారాలశాఖలో ఈ ఉపమంత్రులుగా ఉపమంత్రులుగా ఉంటారు. శ్రీయుతులు. మోహన్‌లాల్ చతుర్వేది, జె.టి. సుబ్బారావు, ఆర్.ఎస్. డాగర్, మోహన్ కారియా.

ప్రధానమంత్రి సలహాపై రాష్ట్రపతి ఏడుగురిని మంత్రివర్గ సభ్యులుగా నియమించినట్లు రాష్ట్రపతి భవనంనుంచి వెలువడిన ప్రకటన తెల్పుతోంది.

నేటి నియామకాలతో కేంద్ర మంత్రి మండలి సభ్యుల సంఖ్య 52 కు పెరిగింది. వీరిలో 19 మంది కేబినెట్ మంత్రులు, 17 మంది సహాయ మంత్రులు, 16 మంది ఉప మంత్రులు ఉన్నారు.

సహాయ మంత్రులుగా నేడు నియమితులైన వారిలో గా కొత్తవారు. శ్రీ గంగాధర్ రావు. శ్రీ [illegible] రూరల్ అభివృద్ధి మినిస్టర్, వి. కె. [illegible] వెంటబూరు.

** దినఫలం **

మానవ వ్యవహారాలకు : మార్చి 19 ఆదివారం— తిథి మంచిదికాదు. పాయంత్రం గం. 5.47 వరకు నక్షత్రం మంచిది. తర్వాత మంచిదికాదు. 27 సోమవారము— తిథి మంచిదికాదు. పాయంత్రం గం. 6.15 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: మార్చి 19ఆదివారం— తిథి మంచిదికాదు. పాయంత్రం గం. 5.47 వరకు నక్షత్రం మంచిది (సౌమ్యయోగం మంచిది.) తరువాత మంచిదికాదు. (ధ్వాంక్ష యోగంమంచిదికాదు.) 20 సోమవారము— తిథి మంచిదికాదు. పాయంత్రం గం. 6.15 వరకు నక్షత్రం మంచిదికాదు. (కాలదండయోగం సామాన్యం తరువాత మంచిది. (ధూమ్రయోగం మంచిదికాదు.) (వర్జ్యము: దుర్ముహూర్తము గమనించవలెను.

జ్ఞాతివివరం: మార్చి 19—వృత్తి వ్యాపారాల్లో కొంచెం శ్రమకలిగినా, దనికి తగిన ప్రతిఫలంలభించటంవలన ఈ సంవత్సరం సంతృప్తికరంగానే ఉంటుంది. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాల్లో మాతవాదాకాలాలు లభిస్తాయి. వృత్తిలో ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి ఉద్యోగంలో కార్యభారం పెరిగినా, పైకృపకలిగి అధికారులు గుర్తించగలరు. విద్యార్థులకు రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కాలడం, జారిపడడంవంటి ప్రమాదాలు జరగవచ్చును కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులకు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

19.3.1967 ఆదివారం

(శక. సం. 1888 ఫాల్గుణమాసం 28

మేషం

ఈ దినం మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సామాన్యంతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

వ్యాపారంలో ప్రయోజనం గల వ్యక్తులను కలుసుకొంటారు. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన పూర్వులు వస్తాయి. కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం

మిథునం

ఇదివరకు మీకార్యక్రమాల్లో ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. సాంఘికవ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. విరోధ కారకులే పిల్లలు పిల్లాంటారు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

అన్ని వ్యవహారాల్లోనూ ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి. సామాన్యంతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోడం తగదు కుటుంబవ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుష్యమీ నక్షత్ర జాతకులు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించటం చాలా అవసరము.

సింహం

మీ ఆలోచనలు మీకేకాకుండా మీ మిత్రులకుకూడా లాభదాయకంగా ఉంటాయి. వృత్తి ముఖ్యమైన సంభాషణలను జరుపుతారు. సంతానానికి సౌఖ్యసంపదలు లభిస్తాయి. మఘా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

కన్య

ఈ దినం మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాటివారిలో గౌరవం లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. చిత్తా నక్షత్ర జ

రాష్ట్ర వార్తలు

విశాఖపట్టణంలో సంగీతోత్సవాలు

22 నుండి 4 రోజులపాటు

విజయవాడ, మార్చి 17: ఆంధ్రప్రదేశ్ స్టేట్ సంగీత నృత్య నాట్య కళల సంగీత సభల సంయుక్త ఆధ్వర్యాన విశాఖపట్టణంలో ఈనెల 22 వ తేదీనుండి నాలుగురోజుల పాటు సంగీతోత్సవం జరుపుతున్నారని త్యాగరాజ కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు ప్రకటిస్తున్నారు.

సమన్వయ కోశాధికారి శ్రీ డి. కృష్ణ మూర్తి, సమన్వయకర్తగా నిర్వహింపబడబోవు ఈ ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడ్వకేటు జనరల్ శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమి ఆర్థిక సహాయంతో నిర్వహింపబడే ఈ ఉత్సవంలో ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ వర్షతనేని వీరయ్య చౌదరికి 'గాయకకళా ప్రపూర్ణ' బిరుదం బహూకరింపబడుతుంది.

ప్రసిద్ధులైన సంగీత విద్వాంసులు కర్నాటకి సంగీత శాస్త్రానికి సంబంధించిన వివిధ విషయాలను గురించి శాస్త్రజ్ఞులచే ప్రసంగాలు జాత్యాహిక గాయకులకు సంగీత పోటీలు శ్రీ ఆకొమ్మర్తి సూర్యనారాయణశాస్త్రి (పిల్లరుపల్లి) గారిచే "సంగమకళితల" ప్రదర్శనం లూ ఉత్సవంలో ఏర్పాటు చేయబడ్డ ముఖ్యాంశాలు.

సంగీత సభల సమన్వయ నిర్వహిస్తున్న జూడవ ఉత్సవం లుది. మొదటిదివ్యాయం విజయవాడలోను రెండవ పర్యాయం వరంగల్లులోను లూ ఉత్సవాలు నిర్వహింపబడ్డాయి.

—o:o—

ఫ్యాక్టరీ కంపెనీ ఎరువుల ఫ్యాక్టరీ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

విజయవాడ, మార్చి 17—తాడేపల్లి లోని ఫ్యాక్టరీ కంపెనీ ఎరువుల ఫ్యాక్టరీకి చెందిన ఉద్యోగులందరు 310 మంది నిన్నటినుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు.

కరువు భత్యాన్ని అధికం చేయాలని ప్రభుత్వానికు అనుకూలాలు కలుగ చేయాలని వారు కోరుతున్నారు.

సమ్మెదారులు కావలా వారిని కూడా పనికి పోకుండా చేశారని, అరదపల్లి ఎంలో జరిగిన సంఘటనల్ని పరికరాలను సంరక్షించటానికి పోలీసు సహాయంకోరి నిర్వహించనున్నట్లు ఆ యాజమాన్యవర్గ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వేతన నిర్ణాయక సంఘంవారు నిర్ణయించిన ప్రకారం తాత్కాలిక భత్యం ఇవ్వటానికి యజమానివర్గం అంగీకరించినదని కూడా ఆయన తెలియ చేశారు. ఈ నిర్ణయం ప్రకారం అందరికన్నా తక్కువ జీతం వచ్చేవారికి రు. 12—50 లు అందరికన్నా ఎక్కువ జీతాలు వచ్చేవారికి రు. 5 —లు కరువుభత్యం తాత్కాలికంగా ఇవ్వటానికి యజమానివర్గం అంగీకరించారని కూడా ఆ ప్రతినిధి తెలియచేశారు.

ఇది కాక ప్రస్తుత కరువు భత్యాన్ని పునః పరిశీలించి ప్రతివారికి సరాసరి రు. 4—50 లు స్థానంలో కూడా యజమానివర్గం పాల్గొనవ చేసినా ఉద్యోగులు అందరికు అంగీకరించలేదని ఆ ప్రతినిధి తెలియచేశారు.

ఉద్యోగుల, కార్మిక సంఘాలు పర్యవసాన సమావేశాలు జరిపి కోర్కెలు తీరేదాకా సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. లాడేపల్లి ఫ్యాక్టరీ కార్మికుల జీతాలు ఎన్నోరులోని కంపెనీ ఫ్యాక్టరీ పనివారల జీతాలతో సమానంగా వుండాలని, వారికి చెల్లించే రేటు పెంచాలని, తాత్కాలిక కార్మికులకి రోజు కూలి మూడు రూపాయలకు పెంచాలని నిరంతరం పని చేస్తున్న తాత్కాలిక తరహా, కార్మికులందరిని భాయపు పనివారిగా పరిగణించాలని వారు కోరారు.

ఏలూరులోని జీవన వ్యయసూచి ప్రాతిపదికగా కరువు భత్యాన్ని జీవన వ్యయ సూచికతో ముడిపెట్టాలని, ఉద్యోగులకు, కార్మికులకు కరువు భత్యంలో తేడాను తొలగించాలని కూడా వారు కోరారు

—:o:—

టెయిలర్ అసోసియేషన్ ఎన్నికలు

విజయవాడ, మార్చి 17: విజయవాడ టెయిలర్స్ అసోసియేషన్‌కు శ్రీయుతులు కె. నిత్యయ్య (అధ్యక్షులు), పి. రామాపణబరావు (ఉపాధ్యక్షులు), యు. వెంకట్రావు (ప్రధాన కార్యదర్శి), షేక్‌హుసన్‌నాయక్ (సహాయ కార్యదర్శి), కె. రాధాకృష్ణమూర్తి (కోశాధికారి)గా ఎన్నికైనారు.

శ్రీ కన్యకాపరమేశ్వరి అన్నసత్రంలో శ్రీ మరుపీళ్ళ చిట్టి ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన జరిగిన సమావేశంలో లూ ఎన్నికలు జరిగాయి.

శ్రీయుతులు బయ్యన వీరరాఘవరావు కె. భావన్నారాయణ, షేక్‌మొహిద్దిన్ శ్రీమతి ఆమ పూరు చంద్రకాంతమ్మ ప్రసంగించారు.

విజయవాడ

3 వ వార్డు సమస్యలు

విజయవాడ, మార్చి 15 — విజయవాడలోని 3 వ వార్డు సమస్యలను తీర్చుటకు గాను వార్డు కాంగ్రెసు కార్యకర్తలందరు సమావేశమై 21 మంది సభ్యులతో కూడిన ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఈ కమిటీకి శ్రీ బైపిల్ల వారాయణరావు (అధ్యక్షులు), పుచోదేవు రామారావు (ప్రధాన కార్యదర్శి), తమ్మిన రాములు (ఆర్గనైజరు) గా ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీ బ్రహ్మానందరెడ్డిని, విజయవాడ తూర్పు నియోజకవర్గాల ప్రతినిధులుగా ఎన్నికైన శ్రీయుతులు డా. టి. వి. ఎస్. చలపతిరావు, మరుపీళ్ళ చిట్టి ఎన్నికైనందుకు వారిని అభినందిస్తూ తీర్మానించారు.

రాష్ట్ర తృతీయ సంగీతోత్సవం

విశాఖలో ఈ 22 నుంచి ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 17 : శ్రీ విజయ త్యాగరాజ సంగీత సభా (విశాఖపట్టణం) సహకారంతో, రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ, రాష్ట్ర సంగీత సభల సమన్వయ నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్ర తృతీయ సంగీత వార్షికోత్సవాలు ఈ 22వ తేదీన ఇక్కడ ప్రారంభ మవుతాయి.

కార్యక్రమ వివరాలు:— 22వ తేదీ :— సాయంత్రం 4—30 గంటలకు—దోసూత విట్టబ్బాలు, ఆలపన బృందం నాదస్వరం, 6 గంటలకు—ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ జనరల్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరుపుతారు. అకాడమి అధ్యక్షులు శ్రీ పి. సూర్యనారాయణరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ వర్షతనేని వీరయ్య చౌదరి ఉత్సవానికి అధ్యక్షత వహించి, "గాన కళా ప్రపూర్ణ" బిరుదం పొందుతారు. 23వ తేదీ : ఉదయం 9—30 గంటలకు సంగీత పోటీలు (కర్ణాటక—గాత్రం), సాయంత్రం 5 గంటలకు శ్రీ వెల్లాల్లా విఠలరావు—వయోలిన్, శ్రీ పేరి సుబ్బారావు—వయోలిన్, శ్రీ పసకాయల వరసింహం— మృదంగం, రాత్రి 7 గంటలకు శ్రీ సి. హెచ్. భీమ శంకరరావు, (హిందూస్థానీ—గాత్రం), శ్రీ ఆకెళ్ల నుర్లి కాట్టుపకర్ణ— వయోలిన్, శ్రీ వందకుమార్—తబలా, 24వ తేదీ : వ్యాస పటనం : శ్రీయుతులు ముళ్ళపూడి అక్కన్నబాబురావు, ఎ. ఎ. రమణ, ఎ. వి. ఎస్. కృష్ణారావు, సాయంత్రం 5 గంటలకు : శ్రీ శంకర నాగరాజు—గాత్రం, శ్రీ కోటిపల్లి సూర్యప్రకాశరావు—వయోలిన్, శ్రీ మహదేవ్ రాధాకృష్ణరాజు—మృదంగం, శ్రీ నిడుమోలు రామయ్య—కంజిరా, రాత్రి 7 గంటలకు : శ్రీ వాసి కృష్ణమూర్తి— వీణ, శ్రీ దండమూడి రామమోహనరావు—మృదంగం, 25వ తేదీ : ఉదయం 8—30 గంటలకు పంచరత్న గానం, వరంచ మణి లాళం కచేరీ : శ్రీ ఆకొమ్మర్తి సూర్యనారాయణశాస్త్రి, సాయంత్రం 5 గంటలకు: శ్రీ ద్వారం భావన్నారాయణరావు—గాత్రం, శ్రీ దుర్గా ప్రసాదరావు—వయోలిన్, శ్రీ కోలంక వెంకటరాజు— మృదంగం, 6.30 గంటలకు : బిరుద ప్రదాన సభ, 7.30 గంటలకు : శ్రీ వేదుమారి కృష్ణమూర్తి—గాత్రం, శ్రీ అన్నవరపురామస్వామి—వయోలిన్, శ్రీ వి. కమలాకరరావు—మృదంగం, శ్రీ ఎం. కన్నారావు— కొచకోలు.

"కళాకారులకు కల్పతరువు"

డా॥ పి. వి. ఆచార్ చిత్రపటావిష్కరణ: శ్రీ బసవరాజు సుబ్బారావు ప్రశంస

విజయవాడ. మార్చి 14— "స్వర్గీయ డా. పి. వి. ఆచార్ పేదలకు పెన్నిధి. కళాకారులకు కల్పతరువు" అని లూ రోజు సాయంత్రం యిక్కడ శ్రీ రామమోహన గ్రంథాలయంలో డా. పి. వి. ఆచార్ తైలవర్ణ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ప్రఖ్యాతనటులు శ్రీ బసవరాజు వెంకటసుబ్బారావు ఉద్ఘాటించారు.

"ఆయన వరసుడు, సహృదయుడు, పెద్దమనిషి, గొప్ప డాక్టర్, సంగీత యాక్టర్, ఉత్తమ మానవుడు" అని అనేకమంది ఆయన్ను కీర్తించారు.

డా. పి. వి. ఆచార్ కళా కేంద్రం అధ్యక్షుడు డా. పి. వి. ఆచార్ జన్మదినమైన ఈరోజున ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించ జేశారు.

ఈ సభకు శ్రీ ఎం. ఎస్. భండారి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రావుచంద్ర కాళ్ళచ, ఎస్. వి. సుబ్బారావు ప్రసంగించారు. శ్రీ పి. భోజారావు స్వాగతం పలుకగా డా. పి. వి. ఆచార్ కళాకేంద్ర పుట్టుపూర్వోత్తరాలు వివరించారు. ఈ కేంద్రానికి శ్రీయుతులు ఎం. ఎస్. భండారి (అధ్యక్షులు) ఆర్. సి. హెచ్. కృష్ణారావు డా. పి. రామకృష్ణారావు, టి. వాసుదేవరావు (ఉపాధ్యక్షులు) పి. భోజారావు (ప్రధాన కార్యదర్శి), పి. రాజగోపాల్, విజయరామ్ (సహాయ కార్యదర్శులు) గాను, ఇంకా కొంతమంది కార్యనిర్వాహక వర్గం సభ్యులుగాను ఎన్నుకోబడ్డారని వివరించారు.

ఈ సందర్భంలో వచ్చిన అభినందనలు కూడా శ్రీ భోజారావు చదివి వినిపించారు.

శ్రీ వి. ఎస్. నారాయణమూర్తి (పిల్లనాట్యోత్సవం కార్యక్రమం ప్రారంభమయింది. శ్రీ విజయరామ్ వందన సమర్పణ చేసారు. శ్రీ జి. వి. ఎస్. శాస్త్రి యీ తైలవర్ణ చిత్రాన్ని అందచేశారని ప్రకటించారు.

సభానంతరం శ్రీ టి. యు. భాస్కరరావు రచించిన "ఇంతే చివరకు మిగిలింది" అనే నాటికను అవర్సు ఆర్టు థియేటర్సువారు రసవంతంగా ప్రదర్శించారు.

శ్రీ బసవరాజు వెంకట సుబ్బారావు నటులను అభినందించి వారికి పుష్పమాలలను సమర్పించి ఆశీర్వదించారు.

—o:o—

జమ్మూ

మార్చి 17: దేశంలో ధరల పెరుగుదల తీవ్రమైన అంశంగా పరిణమించిందని తమ ప్రభుత్వానికి ఆందోళనకరంగా వున్నదని, పరిస్థితిని ఎదుర్కొనడానికి పంచవర్ష ప్రణాళిక పెరుగుల పరచడానికి, లాభాలను [illegible] సంకల్పించిందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం సాదిక్ అన్నారు.

దేశంలో విద్యార్థిపై పెట్టే ఖర్చు

బొబ్బిలి సభలో విద్యాశాఖ డైరెక్టర్ రాజగోపాల్ వివరణ

శ్రీకాకుళం, మార్చి 14 : ఈ నెల 10వ తేదీన బొబ్బిలిలో జరిగిన ఉపాధ్యాయులు—విద్యాశాఖ ఇన్‌స్పెక్టర్ల సభను ప్రారంభించుచూ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టరు శ్రీ ఎం.వి. రాజగోపాల్, సర్వ జీవ జాతీయాదాయంలో విద్యార్థులకు నాటున నెలకు ఒకేకరూపాయి విద్యకై ఖర్చుచేయగా 60 కోట్లు అగుచున్నదని విదేశాలలో విద్యార్థికిపెట్టుచున్న రు.400లు అమెరికాలో రు. 1,260లు ఖర్చుపెడుతుందని, సమీపంలోనూ 1986 సం. రం నాటికి తలకు విద్యార్థికి సంవత్సరానికి రు.54 వా. రు. 430 కోట్లు ఖర్చుపెట్టగా 6.4 శాతం జాతీయాదాయం ఖర్చుపెట్టబడుచున్నదని అన్నారు.

రాజకీయాలలో సంబంధం అభ్యుదయ చేతన ప్రక్కను కూర్చొనే సమర్థత సంపాదించింది కాని విద్యాభివృద్ధి విషయములో ప్రపంచంలో వెనుకబడిన 14 దేశాలలోని లెక్కకు వస్తోందని అన్నారు. ధనంతో నిమిత్తము లేకుండా ప్రతి పాఠశాలయు కనీస అభివృద్ధికి సౌకర్యాలను యోచించి సాధించాలని ఉద్ఘాటించారు. బొబ్బిలి రాజావారి కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి. సుబ్బిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఉదయం శ్రీ రాజగోపాల్ బొబ్బిలిలో పున్న అన్ని ప్రాథమిక పాఠశాలలు చూచి సి.బి.ఎం. ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి విద్యార్థులకు అంగీకారం బోధించి చూపించారు. సి.బి.ఎం. హైస్కూలు, రాజావారి పబ్లిక్ లైబ్రరీ హైస్కూలు చూచి చక్కని నిర్వహణకు ప్రశంసించారు.

శ్రీ రాజగోపాల్‌తో శ్రీకాకుళవిద్యాశాఖాధికారి శ్రీ ఎన్.డి. పాత్రునీ, వి. సదాశివరావు (గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు) ఉన్నారు.

అర్సవెల్లిలో మహిళా మండలి ప్రారంభోత్సవం

మహిళా విభాగ రీజనల్ డైరెక్టరు శ్రీమతి కృష్ణకుమారి అర్సవెల్లిలో మహిళాసంఘపు వాక్ ప్రారంభోత్సవము చేశారు. ఆమె జిల్లాలోని మహిళామండలుల అభివృద్ధి కార్యక్రమాలకై గ్రాంటులను పంచిపెట్టారు. అర్సవల్లి, పాలకొండ, జెడ్జిపుట్టుక, వలసా, శ్రీకాకుళం, సర్వపుపేట మహిళామండలులకు వెరి రు. 500లు చొప్పున, శ్రీకాకుళం స్త్రీసమాజానికి, పాంటూరులోని కస్తూరిబా మహిళా మండలికి వెరి రు.1,000 లున్నూ ఇచ్చారు.

జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ రామచంద్ర రెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశ ప్రారంభంలో జిల్లా మహిళాభ్యుదయోద్యోగి శ్రీమతి వసంతాదేవి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు పి. పీర్జాజ, బి.ఎస్. శాస్త్రి, పి.ఎస్. సూర్యి మహిళాభ్యుదయం గురించి ఉపన్యసించారు. (స్వ. వి.)

ఏలూరులో కస్తూర్బా పాఠశాల

ఏలూరు, మార్చి 14— శ్రీమతి కస్తూర్బా బాలికోన్నత పాఠశాల 2వ వార్షికోత్సవం కళాశాల్లో ప్రాంగణంలో డా. ఎ. నాగభూషణంగారి అధ్యక్షతన జరుపబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అనంతలక్ష్మి గత సంవత్సరం 179 మందివిద్యార్థులతో ప్రారంభింపబడినపాఠశాలకు సంవత్సరం 309మంది విద్యార్థులు చేరినారని, వసతి యున్నచో ఇంకనూ ఎక్కువ మందిని చేర్చుకొన వీలు కలిగేదని అన్నారు.

శ్రీ మూర్తిరాజుగారు మాట్లాడుతూ పాఠశాలకు స్థలంకొరకు ప్రయత్నిస్తున్నామని స్థలం దొరికిన వెంటనే పాఠశాలను అభివృద్ధి పర్చగలమని అన్నారు. శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు పాఠశాలలో చదువులోనూ వ్యాయామ క్రీడలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంచిపెట్టారు. అనంతరం బాలికలు సాంస్కృతిక ప్రదర్శనమిచ్చారు. ఉదయం పాఠశాలవద్ద శ్రీ శ్రీరామ్ జండాఎగురవేశారు. ప్రయాణసౌకర్యముల అభివృద్ధిగురించి బారికలుతయారుచేసిన ప్రదర్శనమును జిల్లావిద్యాశాఖాధికారి శ్రీ ఎన్. వీరయ్యచౌదరి ప్రారంభించారు. (స్వ. వి.)

ఎన్. జి. ఓ. ల సాంస్కృతిక సంఘం

ఏలూరు, మార్చి 12— వ. గోదావరిజిల్లా ఎన్. జి. ఓ. ల సాంస్కృతిక సంఘం వారు సాయంత్రం ప్రభవంగా "పిలుపు", "ఋతువు" అను రెండు నాటికలు ప్రదర్శించారు. ప్రదర్శనమునకు జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, జిల్లా పోలీసు ఆఫీసర్, జిల్లా వైద్య సూపరింటెండెంట్ (శ్రీ కృష్ణయ్యచెట్టి) మొదలైనవారు హాజరయ్యారు. ప్రదర్శనముల నిర్వహణ రీజనల్ ఆఫీసర్ శ్రీ వి. కె. రామారావుగారు నిర్వహించారు. (స. వి.)

మూల్పూరు చుక్కమ్మ మృతికి సంతాపం

ఏలూరు, మార్చి 14— సుప్రసిద్ధ దేశ భక్తురాలు [illegible] మూల్పూరు చుక్కమ్మగారి స్మృతి [illegible] వెలిబుచ్చుటకు మొన్న సాయంకాలం జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ అధ్యక్షతన సభ జరుపబడింది. సభలో శ్రీ వెంకటనారాయణ శ్రీ చింతలపాటి మూర్తిరాజు, శ్రీ శీర్ల బ్రహ్మయ్య శ్రీ కమ్ముల సుబ్రయ్యగారు [illegible] ప్రసంగించారు. [illegible] మృతికి సంతాప తీర్మానం [illegible] తీర్మానించారు.

యూరప్‌లో స్టాలిన్ కుమార్తె

స్వెత్లానాకు ఆశ్రయం

డాక్టర్ లోహియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 17 : స్టాలిన్ కుమార్తె స్వెత్లానా స్టాలిన్ ఏ యూరపియన్ దేశంలో నివసించదలచితే, ఆ దేశంవారు ఆమెను ఆదరించాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్‌లోహియా నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు. తాను స్వెత్లానాస్టాలిన్‌ను మాస్కోలోను, అలహాబాద్‌లోను మూడుసార్లు కల్సుకుని సంభాషించానని, ఆమె విసయు, విదేయు తలుకల మహిళగా తాను అభిప్రాయపడ్డానని ఆయన నిన్న ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

రాజకీయాలపట్ల తనకు ఏమీ భావం కలదని స్వెత్లానా ఒకప్పుడు తనతో చెప్పినదన్నారు. భారతదేశంలో నివసించాలని స్వెత్లానా ఇష్టపడిందని, కాని అందుకు ఆమెకు అనుమతి లభించలేదని తెలిపారు.

"రంగు జాబులవారు ఆశ్రయం కోరుతారు తప్ప ఇతరులకుమాత్రం ఇవ్వరు" అనిడాక్టర్ లోహియా విమర్శించారు.

రష్యా వెలువల నివసించగోరడానికి ఆమెకు రాజకీయ కారణాలేవీ లేవనే తాను అభిప్రాయపడుతున్నానన్నారు.

తాను వాంఛించే జీవితాన్ని గడపదలచానని స్టాలిన్ కుమార్తె పెక్కుసార్లు తనతో చెప్పినట్లు తెలిపారు.

స్వెత్లానా భర్త శ్రీ బ్రజేష్‌సింగ్ మరణించారు. 1965లో శ్రీ బ్రజేష్‌సింగ్ జీవించియున్నప్పుడు తాను శ్రీమతి స్వెత్లానాను మాస్కోలో కలుసుకున్నానని, ఆమె ఎంతో విచారంతో ఉన్నట్లు తనకు కనిపించిందని, తాను చిరపరిగా అలహాబాదులో కలుస్తుకున్నప్పుడుమరింతగా బాధలతో నిండివున్నట్లు కన్పించినదని డాక్టర్ లోహియా తెలిపారు.

తాను భారత్‌లో ఉండే కాలం పెడగించబడలేదని చెప్పినప్పుడు అందు కోసం గట్టిగా ప్రయత్నించమని తాను సలహా ఇచ్చానని, కాని ఆమె చిరునవ్వు చూపి, "జీవితం అంత సులభమైనది కాదు" అని సమాధానమిచ్చిందని, ఆమె భారతదేశాన్ని విడిచి మరో చోటకు వెళ్లిపోతుందని తాను ఎన్నడూ భావించలేదని ఆయన చెప్పారు.

ఒక భారతీయుని వివాహంచేసుకొనటమే గాక, భారతీయులకు సానుభూతి కలదన్న అభిప్రాయంతో శ్రీమతి స్వెత్లానా ఇక్కడకు వచ్చివుంటారని కాని ఆమె ఆశించిన విధంగా జరుగలేదని అన్నారు.

డాక్టర్‌లోహియా ఇంకా ఇలా చెప్పారు: "నేను మాస్కోలో ఆమెను ఒకసారి కలుసుకున్నప్పుడు, మీరు ఎప్పుడైనా మీ నాన్నగారి వల్ల బాధపడ్డారా ? అని ప్రశ్నించాను. తనకు నచ్చిన వ్యక్తిని వివాహం చేసుకున్న సందర్భంలో ఆమె తండ్రి బాధపడ్డారని స్వెత్లానా సమాధాన మిచ్చింది. అయినప్పటికీ స్వెత్లానా తన వ్యక్తిత్వాన్ని నిలుపుకుని తనకు నచ్చినవ్యక్తినే వివాహమాడింది.

"నా తండ్రి పూర్తిగా చెడ్డవారు కాదు. ఆయన గురించి సాధారణంగా చెప్పబడుతున్నట్లు అంత బలిష్టుడుకూడా కాదు. విన్‌స్టన్ చర్చిల్ 'నా స్మృతులు' అన్న గ్రంథంలో నా తండ్రి గురించి చేసినవర్ణనను నమ్మలేను అది కేవలము కట్టు కథ మాత్రమే. ఒక రోజు రాత్రి రెండు గంటలతర్వాత ఒకపందికి ఉండే మొత్తము మాంసాన్ని తినేసినట్లు చర్చిల్ వర్ణించారు. ఆయన అంత లింపిష్టుడు కాదు అని శ్రీమతి స్వెత్లానా తనతో చెప్పినదని" డాక్టర్ లోహియా అన్నారు.

—:o:—

శ్రీ బిందేశ్వరీ ప్రసాద్ మాండల్

న్యూఢిల్లీ, మార్చి 17: బీహార్ [illegible] వర్గంలోని సంయుక్త సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ బిందేశ్వరప్రసాద్‌మాండల్ మంత్రిపదవికి రాజీనామా చేస్తున్నట్లు పార్టీవర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ మాండల్ మంత్రివర్గంలో చేరడం వల్ల, లోక్‌సభలోని పార్టీకి ఒక సీటు నష్టం కలుగజేశారని డాక్టర్ రామమనోహర్ లోహియా అన్నారు. మాండల్ లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాయుకుల సమీపాన పురనిరించుకొని ఆయన లోక్‌సభ [illegible] ప్రమాణస్వీకారం చేశారు. నేడు లోక్‌సభ సమావేశానికి హాజరయ్యారు.

మధ్వాచార్యుల బోధలే శరణ్యం

మధ్వ మహాసభలో ఉద్ఘాటన

విజయవాడ, మార్చి 13 : మూడు రోజులుగా ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహింపబడిన అఖిలభారత మధ్వతత్వ మహాసభల నిన్నటితో సమాప్తమైనాయి.

భండార్కర్ మఠ అధిపతి శ్రీ విద్యారణ్య తీర్థస్వామివారి అధ్యక్షతన జరిగిన ఈ చివరి నాటి సమావేశంలో అనేకమంది పండితులకు గౌరవపట్టాలు, బిరుదులు ప్రసాదించారు. అనేకమందికి ఘనంగా సంభావనలు అందజేశారు.

ఈ సందర్భంలో జరిగిన పండితగోష్ఠిలో శ్రీ గురుచార్యజోషీ ప్రసంగిస్తూ, ఈ ఆధునిక శాస్త్రయుగంలో అణుబాంబుల ప్రేలుడుకు ప్రపంచం ఎట్టి ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుందో అని తల్లడిల్లిపోతున్న మానవాళికి మధ్వాచార్యస్వామివారి తత్వబోధలే శరణ్యం అని స్పష్టంగా చేశారు. భవిష్యత్తులో ఆయన ప్రపంచమహాసమన్వయ అని ప్రశంసింపబడగలరని తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

ఆధునిక శాస్త్రవేత్తలకు సమ్యక్ దృష్టి కాని విశాలమైన సమగ్ర భావనా సంపదగాని, ఆత్మోద్ధరణగాని లేకపోవటంవల్లనే నేటి ప్రపంచ నాగరికత నేడు అత్యంత క్లిష్ట స్థితిలోకి దిగిజారిందని మానవజాతి అభ్యున్నతికి అవసరమైన ఈ మూడు అంశాల్ని శ్రీ మధ్వాచార్యస్వామివారి తత్వ బోధలలో అపారంగా ఉండటంవల్ల ఆ బోధల అండదండలతో ఈ నాగరికతా తుఫాను వెల్లువను తట్టుకోగలమనే దృఢ మనస్కులై ఉన్నవారు మధ్వ మతస్థులని విశదంచేశారు.

శ్రీ జయతీర్థాచార్ ప్రసంగిస్తూ కేవలం తత్వ బోధలతో భావనా ప్రపంచంలో విహరించటంలో సరిపోదని, నిత్య జీవితాన్ని నిర్దుష్టంగా భగవత్పరం చేయటానికి నిత్యకర్మానుష్ఠానము, వైదిక కార్యకలాపం నిర్వహించి మానవ జీవితాన్ని భగవత్పరంగా కట్టుదిట్టముగా చేయాలని ఉద్బోధించారు.

—:o:—

తాడికొండ హైస్కూలు వార్షికోత్సవము

తాడికొండ. మార్చి 14 : స్థానిక శ్రీ వెల్లంకి వెంకటప్పయ్యార్య ఉన్నత పాఠశాల 21వ వార్షికోత్సవం మొన్న సాయంత్రం గుంటూరు ఆంధ్ర లూథరన్ బి. ఇడి. కళాశాల ప్రధానాచార్యులు శ్రీ జి. ఎల్. జెన్నీ అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ మొవ్వ చంద్రమోహన్ పాఠశాల వార్షిక నివేదికను. ప్రధాన సహాయోపాధ్యాయులు శ్రీ వంగల శ్రీరామాధాని పారస్పత సంఘ నివేదికను సమర్పించారు. శ్రీ కొత్తపల్లి వెంకట సుబ్బయ్య విద్యార్థులు క్రమశిక్షణ పెంపొందించుకోవాలన్నారు. గుంటూరు రైస్తవ కళాశాల ఆంధ్రోపన్యాసకులు 'స్పూర్తిశ్రీ' శ్రీ టి. భాస్కరరావు ప్రాచీన కవుల పోకడలను వివరించారు. గుంటూరు హిందూ కళాశాల ఆంధ్రోపన్యాసకులు 'అష్టావధాని' శ్రీ ప్రసాద రాయకులపతి తెనుగు భాషా ప్రాశస్త్యాన్ని వివరించి, పాటశాలను ఆశీర్వదిస్తూ అతువుగా రెండు పద్యాలను చెప్పారు. పాలకవర్గ కార్యదర్శి శ్రీ గోనేనేని కనకయ్య పాటశాల చరిత్రను వివరించారు. ఐ. యల్. టి. డి. కంపెనీ బ్రాంచి మేనేజరు శ్రీ మేదూరి సుబ్బనారాయణలు దాతలకు శాశనులైనారు.

జగ్గయ్యపేటలో శాసనసభ్యులకు సన్మానం

జగ్గయ్యపేట, మార్చి 14 : స్థానిక జర్నలిస్టు సైకిల్స్టులు, శ్రీ సాధురాఘవకృష్ణయ్య అధ్యక్షతన జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గములనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికకాబడిన శ్రీ తేపాల బుచ్చిరాజయ్య శేష్ఠి, అడుసుమిల్లి సూర్యనారాయణరావు గార్ల సన్మానసభ, గోసుగుంట్ల నాగేశ్వరరావుచే ఏర్పాటుచేయబడినది.

పోసుయాజుల సూర్యనారాయణ అధ్యక్షతగారి వేదమతనలో సభాప్రారంభము అయింది. జి. నాగేశ్వరరావు స్వాగతోపన్యాసము చేశారు. సుందరి కాంగ్రెసు ఎగువసభ, దిగువసభ వర్తకసంఘం, బిడ్డుం కిరాణా వర్తక సంఘం ఇరాబు వర్తక సంఘం, లారీ వోనర్సు, డ్రైవర్సు సంఘం, సన్మాన, విజయపత్రములు సమర్పించారు. శ్రీ వాసిరెడ్డి కృష్ణ [illegible] సమావేశానికి హాజరయ్యారు.

హౌస్ సర్జన్లు త్వరలో గైరుహాజరయ్యే సూచన

ఆందోళన ప్రారంభించేందుకు నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18—జీతాలు పెంచాలన్న తమ కోరికపై ప్రభుత్వం వద్దనుంది ఇదమిత్థమైన ప్రత్యుత్తరం రాకపోతే, హౌస్ సర్జన్లు, వైద్య విద్యా పోస్టు గ్రాడ్యుయేట్లు త్వరలో నగరానికి దూరంగా హాజరుకావటం లేదా ప్రారంభిస్తారు.

ఆంధ్రప్రదేశ్ హౌస్ సర్జన్ల సంఘం వైద్య విద్యా పోస్టు గ్రాడ్యుయేట్ల సంఘం సోమవారంనాడు అత్యవసర సమిష్టి సమావేశం ఉరికి ఇందుకు నిర్ణయించుకున్నారు.

ఈ సందర్భంలో సమిష్టి కార్యాచరణ సంబంధి ఒకటి ఏర్పాటు అయింది. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీని అమలు చేయటంలో జరుగుతున్న జాప్యంవల్ల హౌస్ సర్జన్లకు పోస్టు గ్రాడ్యుయేట్లకు కలిగిన అసంతృప్తిని ఈ సందర్భ సంబంధిత మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి వివరిస్తుంది. నెలజీతం స్టైపెండు రు. 150 నుంచి రు. 250 లకు పెంచాలని, వైద్య పట్టభద్రులకు నెలకు రు. 300 ఇవ్వాలని తాము సూచించిన కోరికలను మంజూరు చేయవలసిందని ముఖ్యమంత్రిని అర్థిస్తుంది.

—:o:—

వివాహమహోత్సవం

హైదరాబాద్ మార్చి 15 : ఆంధ్రప్రదేశ్ గవర్నర్ కార్యదర్శి, భారత కాంట్రోలర్ బోర్డు సభ్యులు అయిన శ్రీ డి. మార్కండేయనాయుడు సోదరుడు శ్రీ డి.ఎస్. సీతారామస్వామికి స్వర్గీయ రాజామార్వేని మార్కండేయరాయ నింగారి కుమార్తె చి.సౌ. శిరీషదేవితో ఈ 13వ తేదీ ఉదయం తిరుచానూరులో వివాహం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు, ముఖ్యమంత్రి కొన్ని ఇతర రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, పలువురు ఇతర అధికార, అనధికార ప్రముఖులు వధూవరులను ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షల సందేశాలు పంపారు.

• • •

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో. ల సంఘ అధ్యక్షులు

నిజలింగప్పపై అవినీతి ఆరోపణలు

దర్యాప్తుసంఘం వేయకపోతే ఆందోళన: మైసూరు అసెంబ్లీలో చెన్నబసప్ప ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, మార్చి 18: ఆమధ్య వచ్చిన 24 అవినీతి ఆరోపణలనుగూర్చి విచారణ జరిపేందుకు శ్రీ నిజలింగప్ప ఒక సంఘాన్ని నియమించకపోతే "మేమే స్వయంగా ఒక విచారణ సంఘాన్ని నియమిస్తాం" అని మాజీ హోంమంత్రి, తిరుగుబాటు కాంగ్రెసు నాయకుడు అయిన శ్రీ హెచ్.ఎం. చెన్నబసప్ప, ఈ సాయంత్రం శాసనసభలో హెచ్చరిక చేశారు.

శ్రీ నిజలింగప్పపై వచ్చిన ఆరోపణలను గూర్చి న్యాయవిచారణ జరిపించాలన్న ప్రతిపక్ష సభ్యుల సూచనను ప్రస్తుతం శ్రీ నిజలింగప్ప మంత్రివర్గంలోని ఒక మంత్రి ఇటీవలే అంగీకరించారని చెప్పి శ్రీ చెన్నబసప్ప సభలో కలవరం సృష్టించారు.

శ్రీ నిజలింగప్ప తమ విధులను ఉపేక్షించి తీవ్రమైన నేరం చేశారనీ, తప్పుడు లెక్కలు చూపి, మోసకారి పనులు చేసి, ప్రజలను ఆయన వంచించారనీకూడా శ్రీ చెన్నబసప్ప అన్నారు.

విచారణ సంఘాన్ని స్వయంగా నియమించకపోతే, ఆందోళన ప్రారంభించగలమని శ్రీ నిజలింగప్పకు ఆయన హెచ్చరికచేశారు.

శరావతీజల విద్యుత్ సంస్థకు, ఖాదీ బోర్డుకు సంబంధించి రు. 1 వర కోట్ల మేరకు శ్రీ నిజలింగప్ప అవినీతికి పాల్పడ్డారని శ్రీ చెన్నబసప్ప ఆరోపించారు.

కృష్ణానదిపై నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించుకోవడానికి ఆంధ్రప్రభుత్వం పూనుకున్నప్పుడు మైసూరు నిరసన తెల్పలేదనీ, తత్ఫలితంగా మైసూరు రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు భూమికి నష్టం సంభవించిందనీ ఆయన అన్నారు.

గోదావరి జలాలను కృష్ణానదిలోకి మళ్లించే విషయం ఆలోచించేందుకు సదీ విషయాల మండలి ఒకటి ఏర్పాటుచేయగలమని శ్రీ పాటిల్ జహమ్మద్ ఇబ్రహీం వాగ్దానం చేశారనీ ఆయన తరువాత కేంద్ర నీటి పారుదల మంత్రిగా వచ్చిన డా. కె.ఎల్. రావు ఆ వాగ్దానాన్ని భంగపరచారనీ శ్రీ చెన్నబసప్ప ఈ సందర్భంలో అన్నారు.

కావేరీ జలాలను మద్రాసు రాష్ట్రంతో పంచుకునే విషయంలోకూడా శ్రీ నిజలింగప్ప రాష్ట్రప్రజలకు ద్రోహంచేశారనికూడాఆయన ఆరోపించారు.

ఎలక్ట్రానిక్స్, యురేనియం కంపెనీలు

కేంద్ర ప్రభుత్వంచే స్థాపన

న్యూఢిల్లీ, మార్చి 18: ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి కేంద్రాన్ని, కొన్ని యురేనియం గనులను నిర్వహించడానికి కేంద్రప్రభుత్వము రెండుకంపెనీలను ఏర్పాటుచేసేందుకు అత్యవసర స్థాయిలో అంగీకరించినట్లు తెలియవచ్చింది.

యురేనియం కంపెనీ, బీహారులోని జదుగుడా యురేనియం గనులను, యురేనియం ఫ్యాక్టరీని నిర్వహిస్తుంది. ఈ కంపెనీ 7.5 కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రారంభమవుతుంది.

ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సంస్థను నిర్వహించే కంపెనీ,పదికోట్ల రూపాయలు పెట్టుబడితో ప్రారంభమవుతుంది.

ఈ రెండుకంపెనీలకు భారతప్రభుత్వమే పెట్టుబడులు సమకూర్చుతుంది.

పరదేశం యురేనియంతో స్వయం సమృద్ధంకావడానికి గనుల త్రవ్వకం, ఉత్పత్తి, శుద్ధి కేంద్రం ప్రారంభించారు. ఈ 'విల్లన్ సాలీనా మహాడు లక్షల టన్నుల యురేనియంను శుద్ధి చేస్తుంది.

బీహార్ మంత్రివర్గంలో ప్రజాసోషలిస్ట్ సభ్యులు

పాట్నా, మార్చి 16— బీహార్ మంత్రివర్గంలో తమపార్టీ సభ్యులుగా శాసనమండలి సభ్యుడు శ్రీ బనరస్‌సింగ్‌ను, శాసనసభ్యుడు శ్రీ పసీబుర్ రహ్మాన్‌ను రాష్ట్ర ప్రజా సోషలిస్టు కార్యవర్గం నిశ్చయించింది.

ఉపసభాపతి పదవికి శ్రీ జాగేంద్రప్రసాద్ శ్రీ వాత్సవను మా పార్టీ ఎన్నిక చేసింది. శాసనసభా నాయకుడుగా శ్రీ కాంపాటిసింగ్ పేరును నేను సిఫార్సు చేశాను.

ప్రకటన

ఈ దినము వ. సుదవారంనిను వారిని 20—3 67 నుండి [illegible] & రతులను వారి స్వంత బాధ్యతపై [illegible] మా న్యూస్ పేపరుగా [illegible]

పేరు: [illegible]
పూరు: కొత్తపేట,
జిల్లా: తూర్పుగోదావరి,
పేపరు, ఆంధ్రపత్రిక

Printed and Published for Nagesware Rao Estates Private Ltd by S Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3 Editor S Sambhu Prasad Phone: Vijayawada 5667 5220.

రు. 414 కోట్ల బడ్జెట్ అదనపు పద్దులు

లోక్‌సభలో మొరార్జీ ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 18— 1966—67 వ సంవత్సరానికి రు. 413.9 కోట్ల మేరకు అనుబంధపద్దులను లోక్‌సభలో ఉపప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడు ప్రతిపాదించారు.

ఈ వర్తమాన సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టబడిన అనుబంధపద్దులలో అది మూడవది.

అదనపు వసూళ్లు, బకాయిల వసూళ్లు ఇతర పద్దులకు యిచ్చిన మొత్తాలు మొదలైన వాటిని సర్దుబాటుచేసిన అవంతరం, యీ మూడు దఫాలకు కలిసి భారతదేశ సమాహరణనిధినుంచి సుమారు రు 791.½ కోట్లు ఖర్చుచేయడం జరుగుతుంది. అంటే ఇతర గ్రాంటులు, ఆప్రోపియేషన్‌ల క్రింద పారువులను, లేదాలను యీ మొత్తంలో చేర్చలేదని అధికారపూర్వకం తెలిపారు.

అందువల్ల 66—67 బడ్జెట్‌లో పేర్కొన్న మిగులునుమించి, యీ మొత్తం ఎక్కువగా ఉండదు.

వర్తమాన సంవత్సర బడ్జెట్‌ను సోమవారం నాడు పార్లమెంటులో ప్రతిపాదించే రివైజ్డ్ బడ్జెట్‌లో రివైజ్డ్ అంచనాలు స్పష్టంగా తెలుస్తాయి.

కాంగ్రెసుకు క్రమంగా ఉద్వాసన

ఎన్నికల ఫలితాలపై కామత్ వ్యాఖ్య

పాట్నా, మార్చి 16: కాంగ్రెసు పార్టీకి "ఉద్వాసన జరుగుతున్నది"నీ, వచ్చే రెండు మూడేళ్లలో రాజకీయ శక్తులు, వర్గాలు, పార్టీలు శీఘ్రంగా పునర్వ్యవస్థీకృతం కాగలవనీ తాను విశ్వసిస్తున్నానని, ప్రజా సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. కామత్ నేడు ఇక్కడ అన్నారు.

"రాజకీయ పక్షంగా కాంగ్రెసుపార్టీని రద్దుచేసి, లోక్ సేవాసంఘంగా దానిని మార్చాలంటూ మహాత్మాగాంధీ ఎంతో విజ్ఞతతో ఇచ్చిన సలహాను కాంగ్రెసు నాయకులు తిరస్కరించారు. ఆ సలహాను ప్రజలు ఈ ఎన్నికలలో అమలు చేయటం సుదాహరణ" అని శ్రీ కామత్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

రాజస్థాన్‌లో మాతవంగా ఎన్నికైన శాసనసభ తొలిసమావేశం జరుగనున్న తరుణంలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడంతో "ప్రజాస్వామ్యాన్ని పురిటిలోనే నుమిలివేసినట్లు అవటమే కాక, బహుపక్ష ఫెడరల్ ప్రజాస్వామిక వ్యవస్థకు సముచితమైన విధంగా కేంద్ర—రాష్ట్ర సంబంధాలను రూపొందించుకునే యత్నానికి దుష్ప్రకటనం ఎదురైనట్లు కూడా అనుకోవలసి వస్తోంది"ని శ్రీ కామత్ అన్నారు. రాజస్థాన్ గవర్నర్ గతరెండు వారాలలో వ్యవహరించినతీరు, రాజ్యాంగ బద్ధుడైన గవర్నర్ వ్యవహరించవలసిన పద్ధతికి విరుద్ధంగా ఉన్నదనీ, కేంద్రంలోని కాంగ్రెసు పెద్దల ప్రోత్సాహంతో ఆయన పక్షపాత వైఖరి అవలంబించారని ఇప్పుడు స్పష్టమైందని కూడా అన్నారు.

"ఉత్తర ప్రదేశ్‌లో మాతవంగా ఏర్పాటైన ప్రభుత్వం కృత్రిమ మెజారిటీ" ఎంతకాలం నిలుస్తుంది? అని తాను ఆశ్చర్యపడుతున్నామని తెల్పారు.

శ్రీమతి ఇందిరాగాంధి మంత్రివర్గం వెనుకటి మంత్రి వర్గాలన్నిటికంటే కూడా పెద్దదని శ్రీ కామత్ అన్నారు." మాతవ ప్రభుత్వం నిర్వహించవలసిన గురుతర బాధ్యత అనేది ఇది ఒక మోచేతిలేక, పార్టీలో వరాల, వ్యక్తుల పత్రికీకి లోనై ఈ పని చేశారా?" అని ఆయన అడిగారు.

లోక్‌సభసభ్యులు కాని పలువురు వ్యక్తులను మంత్రివర్గంలో చేర్చుకొనటంపట్ల శ్రీ కామత్ విచారం వ్యక్తం చేశారు. ఇలా మంత్రి వర్గంలోకి వచ్చినవారిలో కొందరికి పార్లమెంటు ఉభయ సభలలో దీనలోపూకూడా సభ్యత్వం లేదనీ, ఇది గతసంవత్సరం లోక్‌సభలో శ్రీ జైశుఖ్‌లాల్ హాథీ ఇచ్చిన హామీకి విరుద్ధమనికూడా ఆయన అన్నారు.

వివిధరాష్ట్రాలలో ఏర్పాటైన కాంగ్రెసేతర ప్రభుత్వాలు, తమకు పూర్వం పనిచేసిన ప్రభుత్వంకంటే బాగా పనిచేసి, రాబోవు కొన్నిమాసాలలో మంచి ఫలితాలు సాధించడం అవసరమని శ్రీ కామత్ అన్నారు.

మైసూరు అసెంబ్లీ సభాపతిగా తిరిగి బాలిగా ఎన్నిక

బెంగుళూరు, మార్చి 17: మైసూరు కొత్త శాసన సభ సభాపతిగా శ్రీ బి. పైటంట బాలిగా (కాంగ్రెస్) మొన్న తిరిగి ఎన్నికైనారు.

శ్రీ బాలిగా పేరును ప్రతిపాదిస్తూ కాంగ్రెస్ తరుపున రెండు తీర్మానాలు, శ్రీ జి. దుగ్గప్పయ పేరు ప్రతిపాదిస్తూ ప్రతిపక్షాల తరుపున ఒక తీర్మానం వచ్చింది. వోటింగ్‌కై ప్రతిపక్షాలు పట్టుబట్టగా శ్రీ బాలిగా 122—87 వోట్ల తేడాతో గెలుపొందారు.

అంతకు ముందు 216 మంది శాసన సభ్యులలో 209 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఉభయ పక్షాలకు చెందిన పెద్ద మంది సభ్యులు శ్రీ బాలిగాను అభినందించారు. ప్రజాస్వామ్యం శ్రేయస్సు దృష్ట్యా సభా సంప్రదాయాలను నిష్పక్షికంగా కొనసాగించ వలసిందిగా శ్రీ బాలిగాను ప్రతిపక్ష సభ్యులు కోరారు.

శ్రీ బాలిగా మాట్లాడుతూ, తమను ఎన్నుకున్న సభ్యులను అభినందించి, తాను నిష్పక్షికంగా వ్యవహరించగలనని హామీ ఇచ్చారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సభ్యుల సహకారాన్ని ఆయన అర్థించారు.

తాను సభలో ఒక పక్షంచే ఎన్నుకొనబడినప్పటికీ, ఒకసారి సభాపతిగా ఎన్నికైన తర్వాత తాను మిత్రం సభ్యులందరికీ చెందిన వాడనని ఆయన అన్నారు.

బీహార్ స్పీకర్

పాట్నా, మార్చి 16: బీహార్ శాసనసభ స్పీకర్‌గా [illegible] శ్రీ ఛగన్‌లాల్ [illegible] ఎన్నికైనారు. [illegible] 173 వోట్ల [illegible] ఇండిపెండెంట్ [illegible] శ్రీ [illegible] ప్రసాద్‌కు 123 [illegible] లభించాయి.

ఎస్.ఎస్.పి. [illegible] శ్రీ [illegible] శ్రీ మంగల్ పేరును [illegible] కృష్ణసింగ్ బలపరిచారు. [illegible]

ప్రమాణపత్రం చదవలేని ఎం. ఎల్. ఎ. లు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18— ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు నేడు శాసన సభలో ప్రమాణ స్వీకార పత్రాలు చదువలేక పోయారు.

తెలుగు మాతృ భాషగాగల ఈ ముగ్గురు సభ్యులు, సభలో శాసన సభ సమావేశం కార్యదర్శి ఒకరు ఆ పత్రాన్ని చదువగా, ఒక్కొక్క పదాన్ని వారు తిరిగి ఉచ్చరించారు.

వారు శ్రీయుతులు గణ్యేల సైదయ్య, ఎం. సుబ్బన్న, కె. రాములు

సభ వాయిదా పడ్డాక సభ్యులు వెంటనే మాత్రం వారు అతి కష్టంమీద చేశారు.

శ్రీ బి రామ్‌సింగ్ మృతి

విజయనగరం, మార్చి 17—విజయనగర పురపాలక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. రామ్‌సింగ్ నిన్న మరణించారు. ఈయన ప్రముఖ కాంగ్రెస్ వాది. సహకార రంగంలో కృషి చేశారు. ఈయన సెకండరీ క్లాస్ వెంచి స్ట్రైడింగ్ మేజిస్ట్రేట్‌గా ఉన్నారు.



పూటకు 10 లీటర్లకు పైగా పాలు ఇచ్చే జెర్సీజాతి ఆవు పొదుగు. విజయవాడలో అఖిలభారత పశుప్రదర్శనలో పాల్గొన్న ఈ ఆవు యజమాని జొన్నలగడ్డ శేషగిరిరావు. (బందరు)

రాష్ట్ర శాసనసభ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని చెప్పారు.

తాత్కాలిక సభాపతి శ్రీ రామస్వామి నూతన సభ్యులకు సమాధానంతో స్వాగతం ఇచ్చారు.

అధ్యక్షస్థానాన్ని అలంకరించగానే శ్రీ అరిగే రామస్వామి ఇంగ్లీషులో చేటి సభా కార్యక్రమాన్ని గూర్చి సభ్యులకు చదివి వినిపిస్తూండగా, తెలుగులో చదవాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య కోరారు. అందుకు అంగీకరిస్తూ శ్రీ రామస్వామి కార్యక్రమాన్ని తెలుగులో చెప్పారు.

ప్రమాణ స్వీకారం ప్రారంభ మైనప్పుడే కార్యదర్శి శ్రీ డి. వి. చౌదరి ముందుగా, నవ సభ్యుడైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అని పిలవగానే, వారి వారి ఉద్యోగాలు కూడా తెలిపితే బాగుంటుందని శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

ముందు ముఖ్యమంత్రి రాజ్యాంగ భక్తి పూర్వకంగా ప్రమాణస్వీకారంచేశారు. తరువాత శ్రీయుతులు తమ్మారెడ్డి, వి.బి.రాజు, జె.వి.నరసింగారావు, టి. వి. రాఘవులు, కొండా లక్ష్మణ్ బాపూజీ. బి. వి. గురుమూర్తి ఇంగ్లీషులో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీ వి.బి.రాజు, శ్రీ కొండా లక్ష్మణ్ మనస్సాక్షిగాను, మిగిలినవారు భగవంతుని పేరిట ప్రమాణస్వీకారం చేశారు.

ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ స్వర్ణ వేమయ్య. శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ అన్నదాత మాధవరావుగారలు తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు.

అనంతరం రిపబ్లికన్‌పార్టీ సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయి ఇంగ్లీషులోను, ఎన్. ఎస్. పి. సభ్యుడు శ్రీ బద్రివిశాల్‌పిట్టి హిందీలోను ప్రమాణస్వీకారం చేశారు. ఆ పిమ్మట మాజీ సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఇంగ్లీషులో ప్రమాణాన్నిస్వీకరించారు. వారి తరువాత వరుసగా మాజీమంత్రులు శ్రీయుతులు మాకల రామచంద్రారెడ్డి, ఎన్.ఆర్. వై. శివరామప్రసాద్, డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య, ఎం.ఆర్. అప్పారావు, అనగాని భగవంతరావు వేముల కూర్మయ్య, వి.సి.ఆర్. ఎంగారావు నారాలు ఇంగ్లీషులో దేవునిపేరిట ప్రమాణస్వీకారం చేశారు.

మాజీమంత్రులు కాగానే వరుసనే సంహితా సభ్యురాండ్రు శ్రీమతి ఎ.ఎస్ అనసూయా దేవి, శ్రీమతి నాడ్రాపే, దొడ్డవనేని ఇందిర, భవనం జయప్రద, ముమ్మడూరి కనకాంబరిదేవి, కుమారుసిదేవి, పద్మ భాస్కర రెడ్డి, ఆర్. రత్నమ్మ, సరోజినీదేవి పుల్లారెడ్డి ప్రమాణాలు ఇంగ్లీషులో స్వీకరించారు. శ్రీమతి సుమిత్రాదేవి తెలుగులో ప్రమాణం స్వీకరించారు.

తదనంతరం అక్షరక్రమంలో మిగిలిన సభ్యులు ఒకరొకరే ప్రమాణాలు స్వీకరించారు. శ్రీయుతులు అహ్మద్ హుస్సేన్, ఎం.బాగారెడ్డి, ఉర్దూలోను, శ్రీయుతులు గడ్డన్న, కె. వి. గంగాధర్ హిందీలోను, శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య తెలుగులోను ప్రమాణాలు స్వీకరించారు.

సభ వాయిదా పడేముందు మాజీమంత్రులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ పి.వి.జి. రాజు, శ్రీమతి రాజకుమారిదేవి, పలువురు ప్రమాణ స్వీకారం చేశారు.

మధ్యాహ్నం 12—05 గంటలకు సభ వాయిదా పడేటప్పటికి మొత్తం 288 సభ్యులలోను 272 మంది ప్రమాణస్వీకారం చేశారు. కేంద్రంలో మంత్రులుగా నియుక్తులైన డాక్టర్ ఎం చెన్నారెడ్డి, శాసన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చిన శ్రీ తన్నీటి విశ్వనాథంగార్ల స్థానాలు ఖాళీలుగా ఉన్నాయి.

నేడు ప్రమాణస్వీకారం చేసిన సభ్యులలో 145 మంది తెలుగులోను, 114 మంది ఆంగ్లంలోను, 8 మంది ఉర్దూలోను, అయిదుగురు హిందీలోను ప్రమాణస్వీకారం చేశారు.

పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

సంస్కరణల సంఘం తన సిఫారసులను సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వానికి నివేదించగలదని రాష్ట్రపతి తన ప్రసంగంలో తెలియజేశారు.

రాజకీయంగానైనా, లేదాపరిపాలనారంగంలోగాని ఉన్నత పదవులలో ఉన్న వారిలో అవినీతివర్తనలు నిరోధానికి తగిన, సంతృప్తికరమైన ఏర్పాట్లు గల సంస్థలను నెలకొల్పాలనిపరిపాలనా సంస్కరణల సంఘంచేసిన సూచనను ప్రభుత్వ సూత్రప్రాయంగా ఆమోదిస్తున్నదని ఆయన చెప్పినారు. పరిపాలనా సంస్కరణల కమిటీ అందజేసే సిఫారసులపై ప్రభుత్వం తుది నిర్ణయాలు తీసుకున్నతర్వాత వాటిని పార్లమెంటుకు సాధ్యమైనంత త్వరలోనే నివేదించగలదని పేర్కొన్నారు.

నాల్గవ సార్వత్రిక ఎన్నికలను ప్రస్తావించి ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యం జవ సత్వాలను మరోసారి ప్రదర్శించాయని ఉద్ఘాటించారు.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న విషయాన్ని ప్రస్తావించి ఫెడరల్ ప్రజాస్వామ్య విధానంలో ఈవిధంగా జరగడం సామాన్యమేనని అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమధ్య వుండవలసిన సంబంధాలను గురించి మన రాజ్యాంగం తగు నిబంధనలను నిర్వచించి ఉన్నదనీ, పరస్పరం నిర్వహించవలసిన బాధ్యతలుకూడా రాజ్యాంగంలో పేర్కొనబడి ఉన్నదని తెలియజేశారు.

గత కొన్ని సంవత్సరాలుగా జాతీయాభివృద్ధి మండలి, జోనల్ కౌన్సిల్స్ ముఖ్యమంత్రుల గవర్నర్ల సమావేశాలు వంటి సంస్థలను, సంప్రదాయాలను అభివృద్ధి చేసుకున్నామని కేంద్రం, రాష్ట్రాలకు మధ్య వివిధ రాష్ట్రాల మధ్య సహకారమును, సదవగాహన, సామరస్య సంబంధాలు అభివృద్ధిచేయడానికి ఈ సంస్థలు నెలకొల్పుకున్నామని వివరించారు.

కేంద్రప్రభుత్వం తరపున రాష్ట్రపతి ఇలా అన్నారు: "రాజ్యాంగంలో పేర్కొన్న అంశాలను కేంద్రప్రభుత్వం, తు.చ. తప్పక గౌరవిస్తుంది. ఈ విషయంలో వివక్ష చూపడమనే ప్రశ్నలేదు. మన జాతీయ సమస్యల పరిష్కారంలో అందరి సహకారాన్ని పొందడానికి వీలైన వైఖరితో చేపట్టి సమైక్య భావం మరింత బలపడేందుకు తీవ్ర కృషి చేస్తుంది.

అదేవిధంగా వివిధ రాష్ట్రాలవారుకూడా తమకు కేంద్రానికి, ప్రయోజనకరంగాను, ఫలప్రదంగాను ఉండేవిధంగా సహకరించాలని కోరుతున్నాను.

రాజస్థాన్‌లో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడంపట్ల డాక్టర్ రాధాకృష్ణన్ వివరాన్నివ్యక్తపరుస్తూ అక్కడ త్వరలోనే బాధ్యతాయుతమైన ప్రభుత్వపు ఏర్పడగల అవకాశాలను అన్వేషించడం జరుగుతుందని తాను ఆశిస్తున్నానన్నారు.

యూనివర్సిటీ విద్య స్థాయిలో జాతీయ సేవా పథకాన్ని కొత్తగా ప్రవేశపెట్టే విషయం ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తున్నదని, రాష్ట్రపతి ప్రకటించారు. మన విద్యావిధానమే కొత్త భావాలను తిడ్డుకోవడం అవసరమని. కొత్త తరం భావాలను, లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని విద్యాపరిశీలక సంఘం' నివేదించే సిఫారసులను పురస్కరించుకునివారుల తీసుకురావటం అవసరమని ఆయన వక్కాణించారు.

ఆహార సమస్య

దేశంలో ఆహారసమస్యను గురించి ప్రస్తావించి, ఈ సమస్యను అత్యవసర ప్రాతిపదికపై చేపట్టవలసి ఉన్నదని, కరువునివారణకుఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలను సమర్థత కట్టుదిట్టంచేసి అవులుపరచవలసి ఉన్నదని, ముఖ్యంగాఆహారరంగంలోఇకముందుతీసుకొనే చర్యల విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను, సహకారాన్ని పొందడానికి కేంద్రప్రభుత్వం కృషిచేస్తున్నదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

జనాభా పెరుగుదల సమస్యను పరిష్కరించేందుకు కుటుంబనియంత్రణ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో సమర్థత కట్టుదిట్టంగా అమలుపరచడానికి ప్రభుత్వం నిశ్చయించినదన్నారు. ప్రస్తుతం ఉన్న పుట్టుక రేటు వెయ్యికి 40 కాగా, దీన్ని వెయ్యికి 25కు లేదా కనీసం 20 వరకైనా తగ్గించడానికి కృషిచేయగలదని ఆయన తన ప్రసంగంలో తెలియజేశారు.

వివిధ శాంతియుత సహజీవన విధానాలు

భారత్ అనుసరిస్తున్న నిబంధ, శాంతియుత సహజీవన విధానాలను రాష్ట్రపతి పునరుద్ఘాటిస్తూ, ఈ విధానాలు పరీక్షకు నిలబడినవని పాకిస్తాన్, చైనాలతో మైత్రి నెరపాలని భారతదేశం చిత్తశుద్ధితో కాంక్షిస్తున్నదని వక్కాణించారు.

పాకిస్తాన్‌తో సంపూర్ణ సదవగాహన, సహకారం, సామరస్యాలు సాధించేందుకు భారతప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తుందని చెప్పారు.

నియంత్రాంపట్ల భారత్ విధానాన్నికూడా ఆయన పునరుద్ఘాటించారు.

పార్లమెంటు ప్రస్తుత సమావేశం స్వల్ప కాలంలోనే వస్తున్నది.

పాకిస్తాన్‌తో మైత్రి

"భారతదేశం, పాకిస్తాన్ మైత్రిని, సహకారాన్ని చిత్తశుద్ధితో వాంఛిస్తున్నది. పాకిస్తాన్‌తో సంపూర్ణ సదవగాహన, సుహృద్భావం సామరస్యంతోకూడిన సంబంధాలు నెలకొల్పగోరానికిభారతప్రభుత్వముశక్తివంచనలేకుండా కృషిచేస్తుంది.

"అదేవిధంగా చైనాతోకూడా శాంతియుత సహజీవన సంబంధాలు నెలకొల్పుకోవాలని భారత్ కోరుతున్నది. కానిచో నాదురాక్రమణ చర్యలు, అటువంటి విధానాలు రెండు. దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడడానికి ఇప్పటికీ ప్రతిబంధకాలుగానే సాగుతున్నాయి.

చెమటకాయలు

నికోసబ్బు దుద్దు కొని స్నానము చేస్తే అది సేదదీర్చి చెమట కాయలనుండి ఉపశమనము కలిగించును. మరియు అది శరీరపు దుర్గంధము లేకుండాచేయును.

నికో

క్రిమినాశకర సబ్బు

పార్కే-డేవిస్ ఉత్పత్తి

NAS b513b

శ్రీ విద్యా నికేతన్
విజయాటాకీసుదగ్గర్ల్ విజయవాడ-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము "రికగ్నైజు" చేసిన తెలుగు పండితుల పరీక్ష "తెలుగు విశారద"కు ఒక సంవత్సరంలో శిక్షణ ఇవ్వబడును.

ఇందు ఉత్తీర్ణులైనవారు వెంటనే ఉద్యోగులు కావచ్చును

పురుషులకు 8వ తరగతి నరి పీటెట్టు ఉండవలెను. స్త్రీలకు అక్కరలేదు.

ఫోన్: 4107

